సాక్షి 24|7

జగిత్యాల

బుధవారం 30-8-2017



సమావేశంలో జీవన్‌రెడ్డి, గంగుల కమలాకర్‌ల వాగ్వాదం

- 8,9లో

గరం.. గరం

కరీంనగర్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం గరం గరంగా సాగింది. రెండున్నర గంటల పాటు సాగిన సర్వసభ్య సమావేశంలో ముచ్చటగా మూడు అంశాలపైన్నే చర్చ జరగ్గా.. అధికార, విపక్ష పార్టీల ప్రజాప్రతినిధుల పరస్పర వ్యాఖ్యలు, విమర్శలు పలు మార్లు ఉద్రిక్తతకు దారి తీశాయి. సంక్షేమ పథకాలు, పాలన పారదర్శకంగా ఉందంటూ అధికార పార్టీ సభ్యులు మాట్లాడితే.. పోలీసు కేసులు, పథకాల అమలులో లొసుగులు ఉన్నాయంటూ ప్రతిపక్షం సభ్యులు విమర్శలు చేశారు.

– సాక్షిప్రతినిధి, కరీంనగర్

- జెడ్పీ సమావేశంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్యన వాగ్వాదం
- తెరపైకి పెద్దపల్లి, నేరెళ్ల కేసుల వ్యవహారం
- 'నరహంతకులు' వ్యాఖ్యపై అరగంట దుమారం
- టి.జీవన్‌రెడ్డి, గంగుల కమలాకర్‌ల వాదోపవాదం
- రెండున్నర గంటలు.. మూడే అంశాలపై చర్చ
- మూడు జిల్లాల నుంచి అధికారుల గైర్హాజరు
- జెడ్పీ నిధుల కోసం ఢిల్లీ తీసుకెళ్లాలన్న ఉమ
- రెండేళ్లలో కరీంనగర్ రాష్ట్రానికి ఆదర్శం అవుతుంది
- యాచించే స్థాయినుంచి శాసించే వరకు ఎదగాలి ... అందుకే రైతు సమన్వయ సమితిలు : మంత్రి ఈటల



అలసత్వం సహించం

- మిషన్ భగీరథ పనులు డిసెంబర్‌లోగా పూర్తి చేయాల్సిందే..
- పనుల్లో నాణ్యతాలోపం కనిపించొద్దు
- గ్రామాల అంతర్గత పైపులైన్ల పనుల్లో వేగం పెంచాలి
- పక్కా డిజైన్లతో ప్రణాళికాబద్ధంగా జరగాలి
- రాష్ట్ర ఆర్థిక పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్
- ఉమ్మడి జిల్లా మిషన్‌భగీరథ, ఇంట్రావిలేజ్ పనులపై సమీక్ష

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పథకం పనులపై అలసత్వం వహిస్తే సహించేది లేదని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఇంటింటికీ నల్లా నీరందించే పథకం నిర్మాణ పనుల్లో నాణ్యతతోపాటు వేగవంతంగా జరగాలని అధికారులకు సూచించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లతో మిషన్ భగీరథ, ఇంట్రావిలేజ్ (గ్రామ అంతర్గత పైపులైన్లు) పనుల ప్రగతిపై సమీక్షించారు. – కరీంనగర్‌సిటీ

- వివరాలు 2లో


మళ్లీ ఇన్‌చార్జి 'వీసీ'నే..!

- శాతవాహనకు ఇన్‌చార్జి వీసీగా టి.చిరంజీవులు
- ఇన్‌చార్జీలతోనే పాలన కొనసా..గింపు
- నియామకంపై విద్యావేత్తల పెదవి విరుపు
- యూనివర్సిటీకి సమయమివ్వాలి
- అభివృద్ధికి పెద్దపీట వేయాలని కోరుతున్న విద్యార్థులు



శాతవాహన యూనివర్సిటీలో మళ్లీ ఇన్‌చార్జి వీసీ పాలన తప్పలేదు. ఏళ్లుగా ఇన్‌చార్జి పాలనతోనే కాలం వెళ్లదీస్తున్న యూనివర్సిటీకి మళ్లీ అదే పరిస్థితి వచ్చింది.

- వివరాలు 2లో









సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు



జగిత్యాలటౌన్: జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల మినీస్టేడియంలో మంగళవారం నిర్వహించిన పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి సత్తాచాటారు. బాలబాలికలకు బాస్కెట్‌బాల్, ఖోఖో, కబడ్డీ పోటీలను నిర్వహించారు. కబడ్డీ బాలుర విభాగంలో పాత పురాతన పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానం, ద్వితీయ స్థానంలో చుక్క రామయ్య, ఖోఖోలో పాత పురాతన పాఠశాల విద్యార్థులు ప్రథమ, ధరూర్ పాఠశాల విద్యార్థులు ద్వితీయస్థానం కైవసం చేసుకున్నారు. బాస్కెట్‌బాల్‌లో చరణ్ అండ్ టీం ప్రథమ, వంశీ అండ్ టీం ద్వితీయస్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో కబడ్డీలో పాత పురాతన పాఠశాల ప్రథమ, కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ద్వితీయస్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఖోఖోలో పాత పురాతన పాఠశాల, జ్యోతి హైస్కూల్ వరుసస్థానాల్లో నిలిచాయి. బాస్కెట్‌బాల్‌లో కేజీఆర్ స్కూల్ ప్రథమ, శ్రీచైతన్య హైస్కూల్ ద్వితీయస్థానం సంపాదించింది. విజేతలకు జిల్లా యువజన క్రీడాధికారి శ్యామ్‌ప్రకాశ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పద్మాకర్, జిల్లా పేటా అధ్యక్షుడు పడాల విశ్వప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల కృష్ణప్రసాద్, సంయుక్త కార్యదర్శి చంద శ్రీనివాసరావు, లింబగిరి స్వామి, దత్తాత్రి, శ్రీనివాస్, అజయ్, రవీందర్, వేణు పాల్గొన్నారు.

ఎస్జీఎఫ్ జూనియర్ కళాశాల కబడ్డీ ఎంపిక పోటీలు

జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో బాలబాలికలకు అండర్–19 ఎస్జీఎఫ్ జూనియర్ కళాశాల కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహించారు. జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల నుంచి 450 మంది హాజరయ్యారు. ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి మనోహర్ మాట్లాడుతూ క్రీడలతో బంగారు భవిష్యత్ ఏర్పాటుచేసుకోవచ్చన్నారు. బాలికల విభాగంలో జగిత్యాల బాలికల జూనియర్ కళాశాల ప్రథమ, ధర్మపురి మగ్గిడి జూనియర్ కళాశాల ద్వితీయస్థానంలో నిలిచింది. బాలుర విభాగంలో గొల్లపల్లి జూనియర్ కళాశాల, మంథని జూనియర్ కళాశాల విద్యార్థులు వరుస స్థానాల్లో నిలిచారు.

ఏఈఈ శ్రీకాంత్ కుటుంబాన్ని ఆదుకుంటాం

- ఆత్మహత్యకు బాధ్యుడైన అధికారిపై చర్యలు తీసుకుంటాం
- పీఆర్ ఇంజినీరింగ్ అసోసియేషన్ నేతలతో మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్‌అర్బన్: ఆసిఫాబాద్ పంచాయతీరాజ్ కార్యాలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ)గా పనిచేస్తున్న దేవి శ్రీకాంత్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర బీసీ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి జోగు రామన్న హామీ ఇచ్చారు. శ్రీకాంత్ ఆత్మహత్యకు కారణమైన అధికారిపై చర్యలు తీసుకుంటామన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ఎండపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ ఆసిఫాబాద్ డివిజన్ పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ విభాగం ఏఈఈగా పని చేశారు. ఆయన ఉన్నతాధికారి వేధింపులతో ఈ నెల 23న స్వగ్రామం ఎండపల్లిలో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై విచారణ జరుగుతోందని, నివేదిక రాగానే బాధ్యుడైన అధికారిపై చర్యలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రితో మాట్లాడి శ్రీకాంత్ కుటుంబసభ్యులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి రామన్నను పీఆర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. శ్రీకాంత్ ఆత్మహ్యాకు కారణమైన అధి కారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పైస్థాయి అధికారుల వేధింపుల వల్లే శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నారని, తన సూసైడ్ నోట్‌లో కూడా అధికారుల వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు పేర్కొన్నారని మం త్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి రాజేందర్ దేశ్‌పాండే, పీఆర్ ఇంజనీర్ అసోసియేషన్ నాయకులు శైలేందర్, జగదీశ్వర్, మురళీకృష్ణ, రాజేష్, చంద్రశేఖర్, ప్రకాష్, సయ్యద్ రఫతుల్లా ఆహ్మద్, చంద్రమోహన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

అలసత్వం సహించం

కరీంనగర్‌సిటీ: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పథకం పనులపై అలసత్వం వహిస్తే సహించేది లేదని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాట్లాడారు. నల్లా నీటిని అవసరానికి నింపుకునేందుకు గంటల తరబడి నిరీక్షించే పరిస్థితులకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కేవలం గంటలోపే నల్లా నీటిని నింపుకునేలా పక్కా డిజైన్లతో ప్రణాళికపరంగా పనులు చేపట్టాలని సూచించారు. నిమిషానికి 7 లీటర్లు నీరు నింపుకునేలా ప్లాన్ ఉండాలన్నారు. మిషన్ భగీరథలో డిసెంబర్ 2017 చివరినాటికల్లా ఇంటింటికీ నల్లానీరు అందిస్తామన్న ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. నేషనల్ హైవే, ఫారెస్ట్ పర్మిషన్లు, రైల్వే లైన్ల విషయంలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించుకోవచ్చని సంబంధిత అధికారులను ఆదేశించారు. పైపులైన్లు, నీళ్లట్యాంకు నాణ్యతతో నిర్మిస్తున్నారా? లేదా? వాటర్ క్యూరింగ్ వంటి పనులు అధికారులు పర్యవేక్షిస్తున్నారా? అంశాలపై ఆరా తీశారు. మిషన్ భగీరథ పథకం ఎక్కువకాలం ప్రజలకు ఉపయోగపడేదని, ఏమైనా డిజైన్లలో మార్పులు, చేర్పులుంటే చేసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాలలో ఇంట్రావిలేజ్ (గ్రామ అంతర్గత పైపులైన్లు) పనుల ప్రగతిని నియోజకవర్గాల వారీగా ఆరా తీశారు. 2018 మార్చి వరకు పూర్తి చేసే విధంగా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాత సిమెంట్ పైపులను తీసేయాలన్నారు. పదేళ్ల ముందున్న పీవీసీ పైపులనూ తీసేయాలన్నారు. 10 ఏళ్ల తర్వాత నాణ్యత లేని పైపులను తీసివేయాలని ఆదేశించారు. ఆలయాల వద్దా మంచినీటి ట్యాంకుల నిర్మాణంపై దృష్టిసారించాలన్నారు. మిషన్ భగీరథ ఎస్ఈ నియోజకవర్గాల వారీగా డీఈలతో సమావేశం ఏర్పాటు చేసుకుని ఎక్కడైనా సమస్యలుంటే సంబంధిత శాసనసభ్యుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఈ పథకం కింద ఖర్చు చేస్తోందని, అందుకనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పర్యవేక్షించాలని మంత్రి అన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

అసంతృప్తులు.. సూచనలు..

నియోజకవర్గాలవారీగా మిషన్‌భగీరథ, ఇంట్రావిలేజ్ పనుల ప్రగతితోపాటు అభివృద్ధికి, వేగవంతానికి తమ అభిప్రాయాలను తెలియజేయాలని మంత్రి ఈటల ఎమ్మెల్యేలను కోరారు. పలువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల ప్రగతిపై ఆరా తీస్తూనే సంబంధిత అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల నాణ్యతకు పలు సూచనలు తెలియజేశారు. ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రముఖ దేవాలయాలు వేములవాడ, కొండగట్టు, ధర్మపురికి భక్తులు అధిక సంఖ్యలో సందర్శిస్తుండడంతో అందుకనుగుణంగా పనులను డిజైన్ చేసుకోవాలని సూచించారు. మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.. మిషన్ భగీరథ అనే గొప్ప ప్రయత్నంలో ప్రభుత్వం బదనాం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. గ్రామాలలో పైపులైన్ల లీకేజీలు కోకొల్లలుగా ఉన్నాయని, పాత పైపులైన్లు, ట్యాంకులతో నష్టం జరుగుతుందని, కొత్త వాటితోనే నిర్మాణం చేపడితే బాగుంటుందన్నారు. పనుల్లో నాణ్యతతోపాటు వేగవంతంగా జరగాలని అధికారులకు సూచించారు.

అధికారులు సమాచారం ఇవ్వడం లేదు..

కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. పనుల విషయంలో అధికారులు సమాచారం అందించడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ఇష్టారీతిగా రోడ్లు ధ్వంసం చేస్తూ ప్రణాళిక లోపంతో జరుగుతున్నాయన్నారు. ఫలితంగా నాణ్యత లోపించే అవకాశమూ లేకపోలేదన్నారు. డబుల్‌రోడ్లు, జాతీయ రహదారులను దృష్టిలో ఉంచుకోకుండా ప్రభుత్వ సూచనలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. ఆయనకు ఎమ్మెల్యేలు చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మంథని ఎమ్మెల్యే పుట్ట మధు, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్, ఐడీసీ చైర్మన్ ఈదశంకర్‌రెడ్డి వంతపాడారు. దీంతో కొద్దిసేపు జరిగిన ఘర్షణ వాతావరణానికి మంత్రి ఈటల సముదాయింపుతో తెరదించారు. శాసనమండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్, కరీంనగర్ కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, సిరిసిల్ల కలెక్టర్ కృష్ణభాస్కర్, పెద్దపల్లి ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, జగిత్యాల సబ్‌కలెక్టర్ ముషారఫ్ అలీ, మిషన్ భగీరథ ఎస్ఈ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రకాశ్‌రావు, ఇరిగేషన్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

మళ్లీ ఇన్‌చార్జి 'వీసీ'నే..!

శాతవాహనయూనివర్సిటీ: శాతవాహన యూనివర్సిటీలో ఏళ్లుగా ఇన్‌చార్జిపాలనలో ఉన్న వీసీ పోస్టు ఇప్పుడు కూడా ఇన్‌చార్జితోనే కొనసాగనుంది. 2015 వరకు రెగ్యులర్ వీసీలుండగా అప్పటి నుంచి ఇన్‌చార్జి పాలనే కొనసాగుతోంది. ఏడాది క్రితం తెలంగాణ యూనివర్సిటీతోపాటు శాతవాహన యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీలను నియమించాలని పలువురి పేర్లు ప్రభుత్వం పరిశీలించినట్లు తెలిసింది. అయితే చేపట్టిన వీసీల నియామకం చెల్లదని హైకోర్టు పేర్కొనడంతో అక్కడే ఆ ప్రక్రియ ఆగిపోయింది. అప్పటినుంచి శాతవాహన యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీ నియమిస్తారని భావిస్తున్న ఈ తరుణంలో ప్రభుత్వం ఇన్‌చార్జి వీసీగా ఐఏఎస్ అధికారి, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవెలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ టి.చిరంజీవులను నియమించడంతో యూనివర్సిటీవర్గాలతోపాటు విద్యార్థులు, విద్యార్థి సంఘాలు కూడా ఖంగుతిన్నాయి. ఇన్‌చార్జి పాలనతో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధ్యపడడం లేదన్నది విద్యావేత్తల వాదన. ఇకనైనా సమస్యలపై దృష్టిసారించి యూనివర్సిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

రెగ్యులర్ వీసీ లేక రెండేళ్లు..

- యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీ లేక రెండేళ్లకు పైబడి అవుతోంది.
- 2008 జూలై నుంచి 2011 జూలై వరకు ఇక్బాల్ అలీ ఉన్నారు.
- ఆయన తర్వాత కేయూ వైస్ చాన్స్‌లర్ వెంకటరత్నం 2011 జూలై నుంచి ఏప్రిల్ 2012 వరకు ఇన్‌చార్జి వీసీగా కొనసాగారు.
- తర్వాత కే.వీరారెడ్డి 19 ఏప్రిల్ 2012 నుంచి 18, ఏప్రిల్ 2015 వరకు రెగ్యులర్ వీసీగా పనిచేసి తర్వాత ఆగస్టు, 2015 వరకు ఇన్‌చార్జిగా కొనసాగారు.
- అనంతరం ఆగస్టు 15, 2015 నుంచి ఇప్పటి వరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఐఏఎస్ అధికారి బి.జనార్ధన్‌రెడ్డి తాత్కాలిక వీసీగానే విధులు నిర్వహించారు. ఇన్‌చార్జి వీసీల పాలన 2 సంవత్సరాలకు పైగానే కొనసాగుతోంది.
- పూర్తిస్థాయిలో వీసీ నియామకం జరుగుతుందని భావిస్తున్న ఈ సమయంలో ఇన్‌చార్జి వీసీగా టి.చిరంజీవులు నియామకమయ్యారు.

ఇన్‌చార్జి నియామకంపై పెదవి విరుపు..

ప్రస్తుతం శాతవాహన యూనివర్సిటీకి ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్‌గా ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులను ప్రభుత్వం నియమించడంతో మరికొన్ని రోజులు ఇన్‌చార్జి పాలన తప్పదనే తెలుస్తోంది. గతంలో జనార్దన్‌రెడ్డి హయాంలో యూనివర్సిటీకి సంబంధించిన పలు నిర్ణయాలకు, పనులకు హైదరాబాద్ తరలాల్సి వచ్చిన విషయం విదితమే. ఇప్పుడు అలాంటి పరిస్థితులే ఎదురవుతాయని విద్యావేత్తల్లో చర్చ జరుగుతోంది. వీసీ పోస్టుకు 200ల మందికి పైగానే పోటీపడుతున్నట్లు గతంలో ప్రచారం జరిగింది. కానీ.. ప్రభుత్వం మళ్లీ ఇన్‌చార్జి వీసీనే నియమించడంతో విద్యార్థిసంఘాలు, విద్యార్థులు నిరసన తెలుపుతున్నారు. యూనివర్సిటీకి కీలకంగా ఉండే వీసీ పోస్టుకు ఇతర బాధ్యతలు చూస్తున్న అధికారికి అప్పగిస్తే పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధ్యపడదని అభిప్రాయపడుతున్నారు.

వీసీతోనే సమస్యల పరిష్కారం

వర్సిటీ అభివృద్ధి వీసీతోనే అన్ని విషయాలూ ముడిపడి ఉంటాయి. బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు, యూనివర్సిటీకి పాలకమండలిని నియమించడం, పీసీఐ, 12బీతోపాటు పలు గుర్తింపులు, కొత్త కోర్సుల ఏర్పాటు, పరిశోధనల వైపు అడుగులు, ఆరోగ్యకేంద్రం, బ్యాంకు, కొత్త వసతిగృహాల నిర్మాణాలతోపాటు ఇతర సదుపాయాలు అందుబాటులోకి వచ్చే అవకాశముంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో అడుగు ముందుకు పడే పరిస్థితి కనిపించడంలేదు.

ప్రణాళికాబద్ధంగా సాగితేనే విజయం

మెట్‌పల్లి(కోరుట్ల): ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రణాళికబద్ధంగా నడుచుకుంటేనే విజయం దక్కుతుందని బ్రహ్మకుమారీ విశ్వవిద్యాలయానికి చెందిన సైకాలజిస్ట్ సుమలత అన్నారు. పట్టణ శివారులో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. క్రమశిక్షణ, విషయ పరిజ్ఞానం ప్రణాళికబద్ధంగా ముందుకు సాగితే రాణించవచ్చన్నారు. డీఎస్పీ మల్లారెడ్డి సీఐ సురేందర్, ఎస్సై అశోక్, కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, డైరెక్టర్ కమలాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటరమణ ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం అవసరం

కోరుట్లరూరల్: గ్రామీణ ప్రాంతాలో అందరికీ డిజిటల్ పరిజ్ఞానం అవసరమని డిజిటల్ సాక్షరత అభియాన్ జిల్లా మేనేజర్ మమత అన్నారు. డిజిటల్ ఇండియాలో భాగంగా అయిలాపూర్ గ్రామంలో మంగళవారం డిజిటల్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సాంకేతికరంగంలో అభివృద్ధి చెం దుతున్న దేశంలో ప్రతిఒక్కరికి కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమన్నా రు. కోఆర్డినేటర్ సతీశ్, సింగిల్ విండో అధ్యక్షుడు పిడుగు రాజరెడ్డి, సెంటర్ ఇన్‌చార్జి రాజేశ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నునుగంటి సత్యం, కిషన్ పాల్గొన్నారు.

నేరాలు-ఘోరాలు

ఉరేసుకుని నేత కార్మికుడి ఆత్మహత్య

గంగాధర(చొప్పదండి): మండలంలోని గర్శకుర్తికి చెందిన నేత కార్మికుడు మిట్టపల్లి రాజమల్లు (70) మంగళవారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల కథనం ప్రకారం.. రాజమల్లు కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నడవడానికీ ఇబ్బంది పడుతున్నాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన మంగళవారం వేకువజామున ఉరేసుకున్నాడు. మృతుడి భార్య ఆర్లేశ్ క్రితమే చనిపోయింది. రాజమల్లుకు ఇద్దరు కుమారులున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైలు ఢీకొని యువకుడి దుర్మరణం

జమ్మికుంట(హుజూరాబాద్): గుర్తు తెలియని రైలు ఢీకొని పట్టణానికి చెందిన బూరుగుపల్లి సాగర్ (20) అక్కడికక్కడే చనిపోయాడు. పోలీసులు, స్థానికులకథనం ప్రకారం.. సాగర్ ఓ టెంట్‌హౌస్‌లో దినసరికూలీగా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి రైల్వేస్టేషన్ సమీపంలోని కొత్తపల్లిలో ఉన్న మిత్రుడిని కలిసేందుకు రైలుట్రాక్ దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీకొంది. ఈ సంఘటనలో సాగర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళవారం ఉదయం ట్రాక్‌పై మృతదేహాన్ని చూసిన రైల్వేపోలీసులు అతడి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.

ఏటీఎం కార్డు మార్చి రూ.40వేలు డ్రా

- లబోదిబోమంటున్న బాధితుడు
- పోలీసులకు ఫిర్యాదు

హుజూరాబాద్: డబ్బులు డ్రా చేసుకునేందుకు ఏటీఎంకు వచ్చిన ఓ వ్యక్తి నుంచి కార్డును మార్చి రూ.40వేలు డ్రా చేసుకున్నాడో గుర్తు తెలియని వ్యక్తి. బాధితుడి కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన చల్లూరి వీరస్వామి రిటైర్డ్ ఉద్యోగి. తన బ్యాంకుఖాతాలో ఉన్న డబ్బులను తీసుకునేందుకు వరంగల్‌రోడ్ లోగల ఎస్‌బీహెచ్ ఏటీఎంకు వెళ్లాడు. డబ్బులు తీసే విధానం తెలియకపోవడం.. అప్పటికే ఓ వ్యక్తి ఉండడంతో డబ్బులు తీసి ఇవ్వాలని కోరాడు. పిన్ నంబర్ చెప్పడంతో సదరు వ్యక్తి డబ్బులు తీస్తున్నట్లు నటించి.. రావడం లేదని చెప్పి.. కార్డు మార్చి ఇచ్చి అక్కడినుంచి వెళ్లిపోయాడు. గంట వ్యవధిలోనే వీరాస్వామి సెల్‌కు ఖాతా నుంచి రూ.40 వేలు డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది. లబోదిబోమంటూ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



బాధితుడు వీరస్వామి

కౌలురైతు ఉసురు తీసిన అప్పులు

కమాన్‌పూర్(మంథని): ఓ వైపు అప్పులు.. మరోవైపు ఆశించిన స్థాయిలో పంటలు లేకపోవడంతో ఆ రైతు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. అప్పులు చెల్లించేదారి కనిపించక.. వారికి ఏం చెప్పాలో తెలియక ఈనెల 22న క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా.. వారంరోజులపాటు మృత్యువుతో పోరాడి ఓడిపోయాడు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం..



కనుకయ్య(ఫైల్)

- ఈనెల22న ఆత్మహత్యాయత్నం
- చికిత్స పొందుతూ మృతి
- కన్నీరుమున్నీరైన కుటుంబం

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం కిష్టంపల్లెకు చెందిన కారుపాకల కనుకయ్య(50) ఐదేళ్లగా అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నుంచి ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకుని పత్తి, వరి సాగుచేస్తున్నాడు. ఏటా అనుకున్న స్థాయిలో పంటలు పండకపోవడంతో పెట్టుబడి కూడా మీదపడుతున్నాయి. ఏటేటా సాగు చేస్తున్నా.. పంటల దిగుబడి మాత్రం అంతంతే. ఇలా.. ఇప్పటివరకు రూ.3 లక్షలు అప్పు చేశాడు. ఈ సారి కూడా పంటలు సాగుచేసినా.. ఆశాజనకంగా లేకపోవడం.. అప్పులు తీర్చేదారి కనిపించకపోవడంతో కొన్నిరోజులుగా మనోవేదనకు గురవుతున్నాడు. దీంతో ఈనెల 22న క్రిమిసంహారక మందుతాగాడు. కుటుంబసభ్యులు గమనించి కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారంపాటు చికిత్స అందించినా.. లాభం లేకుండాపోయింది. మృతుడికి భార్య స్వరూప, కుమారుడు మధు, కూతురు రజిత ఉన్నారు. స్వరూప ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిండు ప్రాణాన్ని బలిగొన్న నిర్లక్ష్యం

- ఫోర్‌లేన్ లారీ ఢీకొని ఒకరి మృతి
- పరిహారం కోసం బంధువుల ఆందోళన



నారాయణ మృతదేహం

హుజూరాబాద్: ఫోర్‌లేన్ పనుల్లో నిర్లక్ష్యం.. లారీ డ్రైవర్ అజాగ్రత్తతో ఒకరి నిండు ప్రాణం గాలిలో కలిసింది. రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడిని లారీ ఢీకొనగా.. తీవ్రంగా గాయపడిన అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈ సంఘటన హుజూరాబాద్ పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. హుజూరాబాద్ నుంచి జమ్మికుంటకు ఫోర్‌లేన్ పనులు కొనసాగుతున్నాయి. మంగళవారం సైదాపూర్ మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన ఆకుబత్తిని నారాయణ (60) పరదాలకు అవసరమైన మెటీరియల్, మందులు కొనుక్కునేందుకు హుజూరాబాద్‌కు వచ్చి.. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వైపు వెళ్లేందుకు రోడ్డు దాటుతున్నాడు. అప్పుడే వచ్చిన కాంక్రీట్‌మిక్సర్ లారీ డ్రైవర్ వెనక్కి వస్తూ.. నారాయణను ఢీకొట్టింది. ఈ ఘటనలో నారాయణ కాలు పూర్తిగా తెగిపోయింది. స్థానికులు వెంటనే పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ఫోర్‌లేన్ పనుల్లో ఎలాంటి సూచికలూ ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా ప్రాణాలు బలిగొన్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ నారాయణ బంధువులు స్థానిక

పరిహారం కోసం ఆందోళన

అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనస్థలానికి చేరుకుని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో విరమించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి కుమారుడు రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమణమూర్తి తెలిపారు.

బాబోయ్.. భల్లూకాలు!

- గ్రామాల్లోకి చేరుతున్న ఎలుగుబంట్లు
- చల్లూరులో వినాయకుడి మండపం వద్ద హల్‌చల్
- ప్రాణాపాయం నుంచి బయటపడ్డ భక్తులు
- మంత్రి ఈటలకు ఫిర్యాదు చేసిన నాయకులు
- స్పెషల్ టీం ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశాలు



భయం..భయం..

వీణవంక(హుజూరాబాద్): వీణవంక మండల ప్రజలను భల్లూకాలు భయపెడుతున్నాయి. రాత్రీపగలు తేడాలేకుండా జనసంచారంలోకి వచ్చి ప్రజలకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. అడవులు, గుట్టల్లో ఉండే ఎలుగుబంట్లు గ్రామాల్లోకి వస్తుండటంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని జనాలు బెంబేలెత్తుతున్నారు. మండలంలోని చల్లూరులో సోమవారం సాయంత్రం నాలుగు ఎలుగుబంట్లు బస్టాండ్ సమీపంలో ఉన్న వినాయకుడి మండపం వద్దకు చేరుకుని హల్‌చల్ చేశాయి. భక్తులు అప్రమత్తమై పరుగులు తీశారు. లేకుంటే తమపై దాడి చేసేవని గ్రామస్తులు పేర్కొన్నారు. కనపర్తిలో పట్టపగలే కూలీలను పరుగులు పెట్టించాయి. వారూ తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. ఇక మామిడాలపల్లి, చల్లూరు, కనపర్తి, వీణవంక, మల్లన్నపల్లి, కొండపాక, హిమ్మత్‌నగర్ గ్రామాలలో వీటి బెడద మరీ ఎక్కువగా ఉంది.

మంత్రి ఈటలకు విన్నపం

ఎలుగుబంట్లతో ప్రాణాపాయం ఉందని, చల్లూరుకు చెందిన మాజీ జెడ్పీటీసీ వాల బాలకిషన్‌రావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పెద్ది మల్లారెడ్డి మంగళవారం మంత్రి ఈటల రాజేందర్‌ను కరీంనగర్‌లో కలిసి విన్నవించారు. స్పందించిన ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని, గ్రామాల్లోకి ఎలుగుబంట్లు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇదీ కారణం

మొన్నటివరకు మండలంలో గుట్టలు విస్తరించి ఉండేవి. అధికార గ్రానైట్ మాఫియాతో క్రమంగా అంతరించిపోతున్నాయి. క్వారీలపేరుతో గుట్టలను ధ్వంసం చేస్తుండడం.. పగలురాత్రీ తేడాలేకుండా గుట్టలపై భారీగా పేలుళ్లకు పాల్పడుతుండడంతో వాటి శబ్దాలకు ఎలుగుబంట్లు సమీపంలోని గ్రామాలకు చేరుతున్నాయి. ఈ క్రమంలో పొలాలకు వెళ్లే రైతులపై మూకుమ్మడిగా దాడికి పాల్పడుతున్నాయి. కొన్నిసార్లు తాగునీటి కోసం జనావాసాల్లోకి వస్తున్నాయి.

ఎలుగుబంట్ల దాడిలో గాయపడిన వారు

2015లో మల్లన్నపల్లి గ్రామానికి చెందిన రైతు కాగిత మల్లయ్యపై ఇటీవల ఎలుగుబంటి దాడి చేయగా తీవ్రంగా గాయపడ్డాడు. ఈయనకు 25కుట్లు పడ్డాయి. 2014లో వీణవంకకు చెందిన కొల్పుల శ్రీనివాస్ తన పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లగా ఎలుగు దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. స్థానికులు గమనించి అతడిని ఆసుపత్రికి తరలించారు. ఒంటిపై 120 కుట్లు పడ్డాయి. రూ.80వేల ఖర్చయ్యింది. ఇప్పటికీ గాయాలు మానలేదని బాధిత రైతు వాపోతున్నాడు. అదే ఏడాది మార్చిలో కనపర్తికి చెందిన సమ్మయ్యపై దాడి చేసి గాయపర్చాయి. బ్రాహ్మణపల్లికి చెందిన గాజుల అంకూస్ పొలం పనులకు వెళ్లగా రెండు ఎలుగుబంట్లు దాడి చేశాయి. తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఏడాది క్రితం వీణవంకలో ఓ వ్యక్తి ఇంట్లోకి ఎలుగుబంటి చొరబడటంతో కుటుంబసభ్యులు పరుగులు తీశారు. మూడుగంటలపాటు హల్‌చేసింది. జనాలను ముచ్చెమటలు పట్టించింది.

ఇళ్లలోకి వస్తున్నాయి



ఎలుగుబంట్లు ఇళ్లలోకి వస్తున్నాయి. గుంపులుగుంపులుగా వస్తుండటంతో జనాలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మంగళవారం మూడు ఎలుగుబంట్లు వినాయకుడి మండపం వద్దకు వచ్చి ముప్పుతిప్పలు పెట్టాయి. ఇటీవల ముగ్గురు రైతులపై దాడికి యత్నించాయి. గుట్టలు కరిగిపోవడంతోనే ఇలా జరుగుతోంది. - తాండ్ర శంకర్, ఎంపీటీసీ చల్లూరు

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

కరీంనగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

30.6°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా



మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టొటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ– 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో మంగళవారం భక్తుల రద్దీ అంతంత మాత్రంగా సాగింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	07	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	50	750
నందీశ్వర సాధారణ	48	350
రాజేశ్వరపురం ఏసీ	04	750
రాజేశ్వరపురం సాధారాణ	11	350
లక్ష్మీగణపతి	58	250
పార్వతీపురం	59	200
శివపురం	57	150
శంకరపురం	61	50

ఆర్జిత సేవలు, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.
వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	80	బోన్‌లెస్	:	350
చికెన్	:	130	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	160			- కరీంనగర్

కలుపు మొక్కలే ఆవాసాలు

- పొంచి ఉన్న పాముపొడ తెగులు
- రైతులు అప్రమత్తంగా ఉండాలి
- వీణవంక ఏఈవో శివరాం



Padi-Panta

వీణవంక(హుజూరాబాద్): ఖరీఫ్‌సీజన్‌లో వరిపైరును నష్టపరిచే సమస్యాత్మక తెగుళ్లలో పాముపొడ ఒకటి. ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వాతావరణం చల్లబడుతోంది. వారం రోజుల నుంచి చిరుజల్లులు కురుస్తున్నాయి. ఈ సమయంలో దీని ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ఈ తెగులు అన్ని ప్రాంతాల్లోనూ, అన్ని రకాల వంగడాల పైన కన్పిస్తుంది. ప్రధానంగా పైరు పిలుకలు తొడిగే దశనుంచే నష్టాన్ని కలిగిస్తాయి. రైతులు సకాలంలో తగిన యజమాన్య చర్యలు చేపడితే ఈ తెగులు బారి నుంచి పంటను కాపాడుకోవచ్చునని వీణవంక ఏఈవో శివరాం సూచిస్తున్నారు.

తెగులు ఎందుకు సోకుతుంది..?

నాట్లు దగ్గర దగ్గరగా వేసిన కారణంగా మొక్కల సాంద్రత ఎక్కువగా ఉన్నప్పుడు, పైరు బాగా ఎదిగినప్పుడు, వర్షాలు ఎక్కువగా కురిసి పైరు నేలపై ఒరిగినప్పుడు, వర్షపు జల్లులతో పైరు తడిసినప్పుడు, పాముపొడ తెగులు వ్యాప్తి చెందుతుంది. వాతావరణంలో అధిక తేమ(96– 100) శాతం ఉన్నపుడు తెగులు కారక శిలీంధ్రం అధికంగా వృద్ధి చెందుతుంది. పొలంలో నీరు ఎక్కవ కాలం నిల్వ ఉన్నప్పుడు తెగులు ఆరోగ్యవంతమైన మొక్కలకు వ్యాప్తి చెందుతాయి. అంతేగాక నత్రజని ఎరువు మోతాదు కంటే ఎక్కవగా మొక్కలు త్వరగా తెగులుకు లొంగుతాయి.

ఇలా వ్యాపిస్తుంది

ఈ తెగులు కారక శిలీంధ్రం వరి మొక్కలను ఆశించి గుండ్రని గోధుమరంగు బీజాల్ని ఉత్పత్తి చేస్తుంది. ఈ బీజాలు ఆకుల నుంచి రాలిపోయి పొలంలో నీటిలో తేలుతూ మొక్కల్ని చేరి తెగులు వ్యాపింపజేస్తాయి. తెగులు సోకిన పొలంలోని మట్టిని వేరే ప్రాంతాలోకి తరలించినప్పుడు కూడా శిలీంధ్ర బీజాలు వ్యాప్తి చెందుతాయి. ఇవి సుమారు 90 రకాల కలుపు మొక్కల్ని ఆశ్రయిస్తాయి. పంటపొలంలో వృద్ధి చెందుతూ పంట లేని సమయంలో నిద్రావస్థలో ఉండి, నాట్లు వేసిన తర్వాత పైరుపై దాడి చేస్తాయి.

తెగులు సోకితే..

పాముపొడ తెగులు కారణంగా వరి పైరుకు 40శాతం 70శాతం వరకు నష్టం వాటిల్లుతుంది. తెగులు సోకితే ముందుగా కాండం మొదళ్ల పైన బూడిద రంగులో నీటి మచ్చలు ఏర్పడి క్రమేపి పెద్దవై ఒకదానితో ఒకటి కలిసిపోతాయి. ఈ మచ్చల అంచులు ముదురు గోధుమ రంగులోనూ, మద్యభాగంలో బూడిద రంగులోను ఉండి పాముపొడను పోలి ఉంటాయి. తెగులు తీవ్రత ఎక్కువైతే మొక్కలు పూర్తిగా ఎండిపోతాయి. గింజలకు కూడా ఈ తెగులు పోకి పంట దిగుబడి తగ్గుతుంది.

నివారణ చర్యలు..

పంట వేసినప్పటి నుంచే యాజమాన్య, సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. పొలంలోను, గట్ల మీద కలుపు మొక్కలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పైరులో తెగులు లక్షణాలు కనిపించినచో వెంటనే నత్రజని ఎరువు వాడకాన్ని నిలిపివేయాలి. తెగులు ఉధృతి ఎక్కవగా ఉంటే నీటి నిల్వ తగ్గించి, రసాయ మందులు పిచికారీ చేయాలి. ఎకరానికి 200లీటర్ల నీటిలో 400మి,లీ హెక్సాకొనజోల్ మందును పిచికారీ చేయాలి. అవసరాన్ని బట్టి మందును మారుస్తూ 15రోజుల తర్వాత మరోసారి పిచికారీ చేసుకోవచ్చు.



శివరాం, ఏఈవో



పాడ తెగులు సోకిన వరిపైరు



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
130	140

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

డ్రైనేజీ కంపు



మేడిపల్లి మండలం మన్నెగూడెం గ్రామంలో బొమ్మెన కాలనీకి వెళ్లే కాలనీలో డ్రైనేజీ అంతా అస్తవ్యస్తంగా మారింది. దోమలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదు. డ్రైనేజీ మరమ్మతులు చేపట్టాలి.

- శంకర్, మేడిపల్లి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346639

క్రీడా మైదానాలు కరువు

- పాఠశాల విస్తీర్ణంలో మాయమైన మైదానాలు
- క్రీడల్లో వెనుకబాటు
- నిరాశలో క్రీడాకారులు

సారంగాపూర్: పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి, ఉత్సాహం ఉన్నా, అందుకు తగిన విధంగా పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. మండలంలోని 11 గ్రామాల్లో 5 ఉన్నత పాఠశాలలు, 2 ప్రాథమికోన్నత పాఠశాలలు, 25 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి.

మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు, ఇదే ఆవరణలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేశారు. మొదట పాఠశాలకు విశాలమైన క్రీడా మైదానం ఉండేది. ఇక్కడే పాఠశాలకు కొత్తగా మంజూరైన గదుల నిర్మాణంతో పాటు, జూనియర్ కళాశాలను ఇదే ఆవరణలో ఏర్పాటు చేయడంతో, అటు పాఠశాల విద్యార్థులకు, కళాశాల విద్యార్థులు ఆడుకోవడానికి అసలు మైదానం లేకుండా పోయింది.



సారంగాపూర్ ఉన్నత పాఠశాల ఆవరణ

రేచపల్లి ఉన్నత పాఠశాలను ఆనుకొని చెరువు భూమి ఉంది, ఈ భూమిలో రైతులకు పట్టాలున్నాయని కొంత మంది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ భూమిని సేకరించడంలో అధికారులు విఫలమయ్యారు.

కోనాపూర్ జెడ్పీ పాఠశాలకు విశాలమైన క్రీడా మైదానం ఉంది. ఈ స్థలంలోనే ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణాలు చేయాలని అధికారులు భావిస్తున్నారు. అర్పపల్లి జెడ్పీ హెచ్ఎస్‌ను ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ధాన్యం సేకరణకు వినియోగిస్తున్నారు. రంగపేట లక్ష్మీదేవిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల గదులు పక్కపక్కనే ఉండడంతో మైదానం లేకుండా పోయింది. మిగతా పాఠశాలల్లోనూ ఇదేపరిస్థితి నెలకొంది.

న్యూస్ బాక్స్

ఆదర్శ రైతుల నియామక సమయంలో గుర్తులేదా?

సారంగాపూర్: కాంగ్రెస్ పాలనలో ఆదర్శ రైతుల నియామక సమయంలో పారదర్శకత గుర్తులేదా అని టీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు లబ్ధి చేకూర్చడానికి ఏర్పాటు చేస్తున్న రైతు సంఘాల్లో నామినేటెడ్ విధానంపై కాంగ్రెస్ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. సింగిల్ విండో చైర్మన్ ముప్పాల రాంచందర్‌రావు, ఎంపీపీ కొల్ముల శారద, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

మేడిపెల్లి: సీపీఎస్ ఉద్యోగులకు పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని గెజిటేడ్ హెడ్‌మాస్టర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె శ్రీనివాసరెడ్డి కోరారు. మంగళవారం మాట్లాడుతూ పింఛన్ ఉద్యోగుల హక్కు అని, ఉద్యోగులందరిని ప్రభుత్వం సమానదృష్టితో చూడాలన్నారు. సెప్టెంబర్ 1న తలపెట్టిన బ్లాక్‌డేకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. మండలంలోని దమ్మన్నపేట జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న సామూహిక సెలవు కోరుతూ మంగళవారం హెచ్ఎం శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఉపాధ్యాయులు శేఖర్, అలీమోద్దిన్, సత్యనారాయణ, శ్రీనివాస్, చంద్రమౌళి పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్

బీర్‌పూర్: హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో ఎస్సై ఆరోగ్యం యవకులకు 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి 30 మంది ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలో ప్రథమ భూక్య రాజేశ్ ప్రథమస్థానంలో నిలవగా, వెంకటేశ్, మహేశ్ ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి నగదు, మెమెంటోలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిత, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్తాఫ్ అహ్మద్, పీఈటీలు చిక్రం లక్ష్మణ్, మహేందర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

జగిత్యాలరూరల్: గ్రామాల్లో పనిచేస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎంపీడీవో శ్రీలతరెడ్డికి సాక్షరభారత్ గ్రామ కో–ఆర్డినేటర్లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయిలో పనిచేస్తున్న మండల కో–ఆర్డినేటర్లకు నెలకు రూ.30 వేలు చెల్లించాలని గ్రామస్థాయిలో పనిచేస్తున్న గ్రామ కో–ఆర్డినేటర్లకు రూ.10వేలు పెంచాలని గ్రామ కో–ఆర్డినేటర్లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కో–ఆర్డినేటర్ గోపాల్, లక్ష్మణ్, ప్రేమలత, మహేశ్ పాల్గొన్నారు.



జగిత్యాలరూరల్: ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పిస్తున్న వీసీవోలు

మేడిపెల్లి: సాక్షరభారత్ కార్యక్రమం గడువును పొడిగించడంతో పాటు వేతనాలు చెల్లించాలని కోరుతూ మంగళవారం సాక్షరభారత్ వీసీవోలు తహసీల్దార్ ఎన్ వెంకటేశ్, ఎంపీడీవో హరికిషన్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తహసీల్దార్, ఎంపీడీవోకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఎంసీవో శోభ, వీసీవోలు పాల్గొన్నారు.

సామూహిక సెలవు పోస్టర్ ఆవిష్కరణ

సారంగాపూర్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వసంత, ఉద్యోగులు సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెడుతూ ఏర్పాటు చేసిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎస్‌వో గజేంద్ర, ఆర్ఐ వంశీకృష్ణ, వీఆర్‌వోలు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎంఈవో కాంతయ్య మండల విద్యావనరుల కేంద్రంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘాల నేత విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

దర్మదీక్ష కరపత్రాల ఆవిష్కరణ

రాయికల్: మండలంలోని అల్లీపూర్, తాట్లవాయి, భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో ధర్మదీక్ష కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో భోజన విరామ సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవులో పాల్గొనాలని కోరారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ వసంత, ఉద్యోగులు

లోకల్ వాయిస్

ఉపాధిహామీ ద్వారా పూడిక తీయాలి



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఫీడర్ చానళ్లలో ఉన్న పొదలు, పూడికను తొలగించాలి. దీని కోసం ఉపాధిహామీ కూలీలను వినియోగించి, కాలువలను శుభ్రం చేస్తే వేసంగి పంటలకు కాలువ చివరి భూములకు నీరు అందుతుంది. దీనితో పాటు ప్రధాన కాలువల్లోని పూడికను తొలగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

-గడ్డం రవీందర్‌రెడ్డి, లక్ష్మీదేవిపల్లి, సారంగాపూర్ మండలం

బస్సు రూట్లు మార్చాలి



వినాయక నిమజ్జనం రోజున బస్సు రూట్లను పాత బస్టాండ్ కాకుండా శివాజీ విగ్రహం నుంచి బస్సు రూట్లను మార్చేలా సర్పంచ్ చొరవ చూపాలి. బస్సుల మళ్లింపు ద్వారా వినాయక నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

-బత్తిని నాగరాజు, రాయికల్

కాకతీయ కాలువకు నీటి విడుదల



బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువ ద్వార ప్రాజెక్ట్ అధికారులు వెయ్యి క్యూసెక్కుల నీటిని మంగళ వారం రాత్రి విడుదల చేశారు. జగిత్యాల్, కరీంనగర్ జిల్లాలో గణేశ్ నిమజ్జనోత్సవాల కోసం నీరు విడుదల చేయాలని ప్రభుత్వం ఆదేశాలను జారీ చేయడంతో నీటి విడుదల చేపట్టినట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.

పెరుగుతున్న ఎస్సారెస్పీ నీటి మట్టం ..

ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్ట్ నీటి మట్టం క్రమంగా పెరుగుతుంది. ప్రాజెక్ట్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి ఉదయం 24 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. క్రమంగా తగ్గుతు సాయంత్రానికి 18 వేలకు చేరుకుంది. ప్రాజెక్ట్ పూర్తి నీటి మట్టం 1091 (90 టీఎంసీలు) అడుగులు కాగా మంగళవారం సాయంత్రానికి 1070.50(29.93 టీఎంసీలు) అడుగులు ఉంది.

న్యాయవాదుల నిరసన

గోదావరిఖనిటౌన్(రామగుండం): 2012కు ముందు నమోదైన కేసులు వెంటనే పరిష్కరించాలని హైకోర్టు ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని న్యాయవాదులు కోరారు. తెలంగాణ బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు మంగళ వారం కోర్టు ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తంచేశారు. అనంతరం వచ్చేనెల 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో 'ఖని' బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీపతి కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: స్థానిక మున్సిఫ్ కోర్టు న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పబ్బతి లక్ష్మీకాంతరెడ్డి, దివాకర్‌రావు, న్యాయవాదులు సర్వోత్తమ్‌రెడ్డి, జోగుల రమేశ్, తిరుపతిరెడ్డి, భూమయ్య, రవికిరణ్‌గౌడ్, సంధ్యారాణి, అంజయ్య పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకూ సాగునీరందిస్తాం

ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్(పెద్దపల్లి): ప్రతీ ఎకరాకు సాగు నీరందించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి అన్నారు. పెద్దంపేట, రాయపేట, లక్ష్మీపురం గ్రామాల్లో రిజర్వాయర్ నిర్మాణం చేసే స్థలాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామం వద్ద హుస్సేన్‌మియా వాగు నీటిని ఎత్తి పోతల ద్వారా పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రాయపేట లక్ష్మీపురం బోడ గుట్ట పెద్దగుట్టల మధ్య రిజర్వాయర్ ఏర్పాటుచేసి నీటిని నిలువ చేసి ఈప్రాంత రైతాంగానికి సాగు నీరు అందిస్తామని తెలిపారు.

రైతులకు శిక్షణ కేంద్రం, గెస్ట్‌హౌస్ ఏర్పాటు..

రైతుల కోసం లక్ష్మీపురం, పెద్దగుట్టపై శిక్షణ కేంద్రంతోపాటు, గెస్ట్‌హౌస్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. గుట్టపై ఉన్న సుమారు 30 ఎకరాల్లో మొక్కల పెంపకంతోపాటు రైతు భవన్ ఏర్పాటు చేస్తే రైతులకు కావాల్సిన వ్యవసాయ శిక్షణ, సమావేశాలకు అనుకూలంగా ఉంటుందన్నారు. పర్యాటక ప్రాంతంగా కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మామిడి, కొబ్బరి, తాటి, కర్జూర మొక్కలు వరుసల్లో నాటి పెంచాలని ఎంపీడీవో సురేశ్, ఎంపీపీ సారయ్యగౌడ్‌కు సూచించారు.



మొక్క నాటుతున్న ఈద శంకర్‌రెడ్డి

అందరూ మొక్కలు నాటాలి..

హరిత తెలంగాణ కోసం అందరూ మొక్కలు నాటాలని ఈద శంకర్‌రెడ్డి కోరారు. బోడగుట్ట, పెద్దగుట్ట, రాయపేట ప్రాథమిక పాఠశాలల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. బిడ్డలను సంరక్షించినట్లే మొక్కలను కాపాడాలన్నారు. ఎండ కాలంలో నీళ్లు పోసేందుకు ట్యాంకర్ వచ్చేలా రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఐడీసీ డీఈ మహేందర్, తహసీల్దార్ రామ్మోహన్, వైస్ ఎంపీపీ మల్లారెడ్డి, సర్పంచులు స్వామి, సతీశ్, నాయకులు మనోహర్‌రావు, రాంచంద్రం, గోపాల్‌రెడ్డి, ఆరెల్లి రమేశ్, బండ మల్లారెడ్డి, రాజకొమురయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశ్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

అధ్యాపకుల బోధన విద్యార్థులు రాణించేలా ఉండాలి

- టీఎస్‌సీహెచ్‌ఈ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ

శాతవాహనయూనివర్సిటీ: విద్యార్థులకు మేనేజ్‌మెంట్ రంగానికి సంబంధించిన అంశాలు బోధించడానికి మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమని, అధ్యాపకుల తరగతుల్లో విద్యార్థులు సంబంధిత రంగాల్లో రాణించేలా బోధించాలని తెలంగాణ స్టేట్ హైయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ వి.వెంకటరమణ అన్నారు. శాతవాహన యూనివర్సిటీలో 'మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్–ఎమర్జింగ్ ఇష్యూస్ ఆండ్ చాలెంజెస్' అనే అంశంపై మంగళవారం ఒకరోజు వర్క్‌షాప్ జరిగింది. ముఖ్య అతిథిగా వెంకటరమణ హాజరై మాట్లాడారు. అధ్యాపకులకు ఇలాంటి వర్క్‌షాప్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ప్రస్తుతం మేనేజ్‌మెంట్ విభాగంలో ఉన్న మెలకువలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని అన్నారు. తద్వారా విద్యార్థులకు నూతన అంశాలు, వివిధరంగాల్లో మార్పులను బోధించవచ్చని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీలో ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో జరగాలని, మొదటిసారిగా యూనివర్సిటీకి వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎం.కోమల్‌రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మరో అతిథి ప్రొఫెసర్ భవానీప్రసాద్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ టి.భరత్, వర్క్‌షాప్ కోఆర్డినేటర్ మనోహర్, శ్రీరంగ ప్రసాద్, సూరెపల్లి సుజాత, జాఫర్‌జరి, కృష్ణకుమార్, మనోజ్‌కుమార్, విజయ్, అనూష, తిరుపతి పాల్గొన్నారు.



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ వెంకటరమణ

కోటేశ్‌కు పూలే ఫెలోషిప్ అవార్డు

కరీంనగర్‌సిటీ: కరీంనగర్ జిల్లాకు చెందిన గడప కోటేశ్‌ను మహాత్మ జ్యోతిబాపూలే ఫెలోషిప్ నేషనల్ అవార్డు వరించింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ కరీంనగర్‌లో ఆ అవార్డును మంగళవారం ప్రదానం చేశారు. సర్టిఫికెట్, మెడల్ అందించి సత్కరించారు. కోటేశ్ కొన్నేళ్లుగా బీసీలు, గంగపుత్రుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ తెలంగాణ పూలే బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోసం అంజయ్య, నగర అధ్యక్షుడు పెద్దపెల్లి దేవేందర్, కార్యదర్శి నాగుల రామానుజం, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జ్యోతిబాపూలే బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కడారి ఐలయ్య, దయ్యాల అశోక్, పలుమారు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న కోటేశ్

పెరుగుతున్న గోదారి

ధర్మపురి: ధర్మపురిలో గోదావరి నీటిమట్టం పెరిగింది. దీంతో పుష్కరఘాట్లు జలకళ సంతరించుకున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీవర్షాలతో ధర్మపురి, రాయపట్నం బ్రిడ్జి వద్ద నీటి మట్టం ప్రమాదస్థాయికి చేరింది. మంగళవారం సాయంత్రం పెరిగిన నీటి ప్రవాహంతో పుష్కర ఘాట్ల వరకు చేరుకుంది. రాయపట్నం పాత వంతెన నీటిలో పూర్తిగా మునిగిపోయింది.



పుష్కరఘాట్లను తాకుతున్న గోదావరి ప్రవాహం

పాత పింఛన్ కొనసాగించాలి

- టీఎన్జీవో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్



జగిత్యాలరూరల్: కొత్త పింఛన్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ కొనసాగించాలని టీఎన్జీవో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్ డిమాండ్‌చేశారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోల సంఘ భవనంలో పాతపింఛన్ విధానం కొనసాగింపునకు ఆందోళన కార్యక్రమ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బుధవారం జిల్లా కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ చేపడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1న నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా, డివిజన్, మండలాల కార్యాలయాల ఎదుట నిరసన తెలుపుతూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. టీఎన్జీవో జిల్లా కన్వీనర్ సుద్దాల రాజయ్యగౌడ్, కో కన్వీనర్ బోగ శశిధర్, నాయకులు హరిఅశోక్‌కుమార్, లక్ష్మణ్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, విజేందర్, విశ్వనాథ్, వెంకట్‌రెడ్డి, కమలాకర్ పాల్గొన్నారు.

ప్రాజెక్టు



కిన్నెరసాని వచ్చిందమ్మా..

పారిశ్రామిక, వ్యవసాయ అవసరాలు తీరుస్తున్న ప్రాజెక్టు

భద్రాద్రి కొత్తగూడెం నుంచి తూమాటి భద్రారెడ్డి :

గోదావరి పరీవాహక ప్రాంతం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న కిన్నెరసాని, తాలిపేరు జలాశయాలు సాగునీటి అవసరాలనే కాకుండా పారిశ్రామిక అవసరాలనూ తీరుస్తున్నాయి. గోదావరి దిగువ భాగంలో పాల్వంచ మండలంలో కిన్నెరసాని ప్రాజెక్టు, ఎగువన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సరిహద్దు చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టులు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగం పంచుకుంటున్నాయి. అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న ఇవి ఎప్పుడూ నిండుగా ఉంటాయి.

పారిశ్రామిక అవసరాల్లో కీలకపాత్ర..

1961లో నిర్మాణం ప్రారంభమైన కిన్నెరసాని 1972లో పూర్తయింది. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మితమైన ఈ ప్రాజెక్టు మొదట్లో కేటీపీఎస్, స్పాంజ్ ఐరన్ పరిశ్రమలకు నీటిని అందించేది. 2009లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లోని 10వేల ఎకరాలకు సాగు నీరందించడం ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు తాగునీరు అందుతోంది. కిన్నెరసాని సామర్థ్యం 8.4 టీఎంసీలు. ఇందులో 6.95 టీఎంసీల (26.34 క్యూసెక్కులు) నీటిని వినియోగిస్తున్నారు. మిగిలిన 1.45 టీఎంసీలు డెడ్‌స్టోరేజ్‌గా 365 అడుగుల వరకు ఉంటుంది.

కిన్నెరసాని నుంచి నీటి కేటాయింపులు

కొత్తగూడెం మున్సిపాలిటీకి	0.473 టీఎంసీలు
(కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్) కేటీపీఎస్‌కు	2.712 టీఎంసీలు
పాల్వంచ మున్సిపాలిటీకి	0.200 టీఎంసీలు
నవభారత్ వెంచర్స్ లిమిటెడ్‌కు	0.126 టీఎంసీలు

ఇవే కాకుండా నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) కు : 0.031 టీఎంసీలు, పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లో 10వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు.

గిరిజనుల వరప్రదాయిని.. తాలిపేరు

గోదావరికి ఎగువ భాగంలో తాలిపేరు నదిపై నిర్మించిన తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణం 1986లో పూర్తయింది. దీని నుంచి నీటిని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని గిరిజన రైతుల పొలాలకు వదులుతారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 0.75 టీఎంసీలు. దీనికున్న రెండు కాలువల ద్వారా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 24,700 ఎకరాలకు సాగునీరు అందుతోంది. అనధికారికంగా మరో 10 వేల ఎకరాలు పారిస్తారు. 70 మీటర్ల లోతు ఉన్న ఈ డ్యామ్ నుంచి ఎప్పటికప్పుడు నీటిని బయటకు వదలాల్సిందే. అదనపు నీటిని 25 గేట్ల ద్వారా గోదావరిలోకి వదులుతారు.



చిట్టా దొరికింది.. రికవరే.. తరువాయి

నిజానికి ఈ ఏడాది ప్రారంభంలోనే అద్దెకార్ల వినియోగంలో అవకతవకలపై ప్రభుత్వం నివేదిక తెప్పించుకుంది. ర్యాండమ్‌గా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పరిశీలన చేయగా విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి. అక్రమాలకు పాల్పడిందెవరు?.. ఎంత మేరకు? రికవరీ ఎలా? అనే అంశాలపై దృష్టి పెట్టినట్టు సమాచారం.



ఉన్నతాధికారుల కనుసన్నల్లో అద్దె కార్ల వ్యవహారం

ఏళ్లుగా సాగుతున్న అక్రమ దందా

అధికార్ల బాగోతం

ప్రభుత్వ శాఖల్లో పెద్దఎత్తున అక్రమాలు

ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలు కాకుండా సొంత వాహనాల వినియోగం

ఆదిలాబాద్ నుంచి గొడిశెల కృష్ణకాంత్ గౌడ్ :

ప్రభుత్వ శాఖల్లో అద్దె వాహనాల వినియోగంపై ఎన్నో ఏళ్లుగా అనేక విమర్శలు వస్తూనే ఉన్నాయి. అయితే ఇన్నాళ్లూ చూసీచూడనట్టు వ్యవహరించిన ప్రభుత్వం ఇప్పుడు కన్నెర్ర చేస్తోంది. అసలు ఏ మేరకు అక్రమాలు జరుగుతున్నాయన్న విషయంపై ఆరాతీయగా కళ్లుచెదిరే వాస్తవాలు వెలుగుచూస్తున్నాయి. ఇప్పటికే ఏఏ జిల్లాల్లో ఎటువంటి అక్రమాలు చోటుచేసుకున్నాయన్న విషయం మొత్తం ఉన్నతాధికారుల చెంతకు చేరిపోయింది.

రూ. 24,000 అద్దె వాహనానికి ఇప్పటి వరకు నెలకు 2,500 కిలో మీటర్లకు రూ. 24,000 చెల్లించే వారు.

రూ. 33,000 జూలై ఒకటి నుంచి నెలకు జిల్లాల్లో రూ.33 వేలకు పెంచారు.

రూ. 34,000 జీహెచ్ఎంసీలో పెంచిన మొత్తం

ప్రభుత్వ నిబంధనల ప్రకారం..

ప్రధానంగా ప్రభుత్వ శాఖల్లో కొత్త వాహనాల కొనుగోలుపై నిషేధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వ శాఖల్లో అత్యవసరమైతేనే వాహనాలను అద్దెకు తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న ప్రైవేట్ వాహనాలను మాత్రమే అద్దెకు తీసుకోవాలి. పెట్రోల్, డ్రైవర్ బత్తా, మెయింటెనెన్స్ చార్జీలు, ఇతర చెల్లింపులను ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లాల్లో మండల, డివిజన్, జిల్లాస్థాయి వరకు అధికారులు అద్దె వాహనాలను వినియోగిస్తున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలకు ప్రభుత్వం వాహనాలను సమకూర్చింది.

> బోగస్ బిల్లులపై ఆడిట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాహనాల లాగ్ బుక్స్ పరిశీలించాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులతోపాటు ఇందులో భాగస్వాములైన వారి నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఇకపై బిల్లులు పాస్‌చేసే ముందు ట్రెజరీ అధికారులు పరిశీలన చేసుకోవాలని ఇప్పటికే మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.





ఉదాహరణకు.. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 45 అద్దె వాహనాలను ఉపయోగిస్తున్నారు. జిల్లా అంతటా కలిపితే 120 వాహనాలకు పైబడి ఉన్నాయి. వీటికి సుమారుగా ప్రభుత్వం నుంచి ప్రస్తుతం పెంచిన అద్దె ప్రకారం రూ. 40 లక్షలు ప్రతి నెలా చెల్లించాల్సి వస్తుంది.

రాజధానిలో ఇదీ పరిస్థితి..

అధిక వాహనాలను టెండర్లు లేకుండానే ఎంగేజ్ చేసుకుంటున్నారు. అధికారులు తమ బంధువులు, స్నేహితుల పేర్ల పై ఉన్న వాహనాలకు బోగస్‌బిల్లులు పెడుతున్నారు. కొందరు సొంత వాహనాలకూ బిల్లులు పెడుతున్నారు. మరికొందరు అదనపు బాధ్యతలున్న పోస్టులోనూ ఒకే వాహనాన్ని వాడుతూ రెండుచోట్ల బిల్లులను క్లెయిమ్ చేసుకుంటున్నారు.

ర్యాండమ్ పరిశీలనలో అక్రమాలు బహిర్గతం


❖ **రంగారెడ్డిలో (వికారాబాద్, మేడ్చల్ కలుపుకొని):** ఈ జిల్లాల్లో కొంత మంది అధికారులు నిర్ణీత అద్దె చార్జీల కంటే అధిక మొత్తాన్ని వెచ్చించి వాహనాలను అద్దెకు తీసుకుంటున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుకుంటూ బోగస్ బిల్లులతో అద్దె దుర్వినియోగానికి పాల్పడుతున్నారు.

❖ **నిజామాబాద్‌లో (కామారెడ్డి కలుపుకొని):** ఈ జిల్లాల్లో నిబంధనల ప్రకారం ప్రైవేటు ట్యాక్సీ వాహనాలు కాకుండా పలువురు అధికారులు తమ సొంత, కుటుంబ సభ్యుల పేర్లమీద ఉన్న వాహనాలపై బిల్లులను పొందుతున్నట్టు తేలింది. కొంత మంది అధికారులు ఏకంగా ఆటోలు, టూ వీలర్ల నంబర్లు పెట్టి బిల్లులను తీసుకుంటున్నట్టు బహిర్గతమైంది. ఏ నంబర్ల మీద అయితే బిల్లులు పొందుతున్నారో వారికి నెలనెలా రూ.1000 ఇచ్చి మిగతా బిల్లును వీరు కాజేస్తున్నారు. ట్రెజరీలో డీటీఓ, ఎస్టీఓలకు లంచమిచ్చి బిల్లుల పరిశీలన లేకుండా అద్దె పొందుతున్నట్లు స్పష్టమైంది.

❖ **ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ (ఉమ్మడి జిల్లాల ప్రకారం) :** ఈ జిల్లాల్లో వాహనాలు ఎక్కువ తిరగకపోయినప్పటికీ తిరిగినట్లుగా చూపిస్తూ బిల్లులు పొందుతున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుతూ అద్దె పొందుతున్నారు.

❖ **మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో :** కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడి బిల్లులు పొందడమే కాకుండా, కాంట్రాక్టర్ల ద్వారా డీజిల్ పోయించుకుంటున్నారని తేలింది.

❖ **వరంగల్ ఉమ్మడి జిల్లాలో :** సొంత వాహనాలను ఎంగేజ్ చేసుకుని, బంధువులు, స్నేహితుల పేర్లపై అద్దె తీసుకుంటున్నారు.



అన్నమో రామచంద్ర..

- అర్ధాకలితో అలమటిస్తున్న ఇంటర్ విద్యార్థులు
- అందని మధ్యాహ్నభోజనం
- ప్రభుత్వం ఇచ్చిన హామీకి 14 నెలలు
- ఆచరణకు నోచుకోని పాలకుల మాటలు
- ఇబ్బందులు పడుతున్న నిరుపేద విద్యార్థులు
- పథకం అమలుకు ఎదురుచూపు

ప్రభుత్వపాఠశాల్లో మాదిరిగానే ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం అందిస్తామని, దీనికోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని గతంలో తెలంగాణ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇప్పటికీ పథకం అమలులో విఫలమవుతోంది. నెలలు గడుస్తున్న మధ్యాహ్న భోజనం పెట్టకపోవడంతో విద్యార్థులు పగటివేళ ఆకలితో అలమటిస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో క్యాంటీన్లలో అల్పాహారం చేస్తు చదువు కొనసాగిస్తున్నారు. కొందరు తరగతులకు గైర్హాజరవుతున్నారు.

గొల్లపల్లి(ధర్మపురి): ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని ద్రాక్షగా మారింది. విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు మాసాలు అవుతున్నా.. నిర్వాహణపై ఇంకా స్పష్టత లేదు. నిరుపేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించి నాణ్యమైన విద్యను అందిస్తామని గతేడాది జూలై 1వ తేదీనుంచే జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెడతామని ప్రకటన చేసింది. మొదటి విద్యాసంవత్సరం గడిచి రెండో విద్యాసంవత్సరం ప్రారంభమైనా పథకం ఇప్పటికీ అమలులోకి రాలేదు.

పెరిగిన విద్యార్థుల సంఖ్య

గత సంవత్సరాల కన్నా ప్రభుత్వ ఇంటర్మీయెట్ కళాశాల్లో విద్యార్థుల సంఖ్య ఘనంగా పెరిగింది. ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు ముగ్ధులైన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లకు మొగ్గు చూపారు. అయితే ఇక్కడికి వచ్చాక మధ్యాహ్న భోజన ఊసే లేక పోవడంతో మధ్యాహ్నమే విద్యార్థులు తరగతులు విడిచి ఇంటి దారి పడుతున్నారు. దీంతో పాటు హాజరుశాతం కూడా గణనీయంగా తగ్గుతోంది.

గ్రామీణులే అధికం..

ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఎక్కువమంది విద్యార్థులు గ్రామీణ



ప్రాంతం నుంచి వచ్చేవారే ఉన్నారు. ఆయా గ్రామాల నుంచి మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ఉన్న కళాశాల్లో ఉన్న కళాశాల్లో ప్రవేశాలు పొందారు. పొద్దున 7 గంటలలోపే వారికి బస్సు అందుబాటులో ఉండడంతో పొద్దున ఉంటే కొద్దిగా టిఫిన్, కొందరు తినకుండా వస్తారు. కనీసం టిఫిన్‌బాక్సు కూడా సిద్ధం చేసుకునే సమయం ఉండదు. మళ్లీ రాత్రి 7 గంటలకు ఇంటికి వెళ్తారు. డబ్బులు ఉన్న విద్యార్థులు మధ్యాహ్న సమయంలో క్యాంటీన్లో అల్పాహారంతో కడుపు నింపుకుంటుంటే, లేనివారు మంచినీళ్లు తాగి అర్ధాకలితో చదువులు కొనసాగిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 24,497 మంది విద్యార్థులు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 50 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 38 మోడల్ స్కూళ్లు ఉన్నాయి. వీటిలో 24,497 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వం హామి ఇచ్చినట్లుగా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలైతే ఎక్కువగా గ్రామీణ విద్యార్థులు ప్రయోజనం పొందినవారు అవుతారు. హాజరుశాతం కూడా పెరుగుతుంది. నిరుపేద విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నభోజన పథకాన్ని అమలు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆకలితో అలమటిస్తున్నా



జూనియర్ కళాశాల్లో మధ్యాహ్న భోజనాన్ని గతేడాది నుంచే అమలు చేస్తామని ప్రభుత్వ ప్రకటించింది. ఈ విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడస్తున్న నేటికి అమలు చేయడం లేదు. ఉదయం ఇంటివద్ద భోజనం తయారు కాకపోవడంతో హడావుడిగా కళాశాలలకు వస్తున్నాం. ఆకలి బాధతో మధ్యాహ్నమే ఇంటికి వెళ్తున్నాం.ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి మధ్యాహ్నభోజన పథకాన్ని అమలు చేయాలి.

– కొక్కు అజయ్, హెచ్‌ఈసీ ఫస్టియర్, అగ్గిమల్ల

ఆశతో ఎదురు చూస్తున్నాం



ప్రభుత్వ కళాశాలలో చేరితే అనేక సంక్షేమ పథకాలు వర్తిస్థాయని అధ్యాపకులు చెప్పారు. ఉచిత ప్రవేశంతో పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజన సౌకర్యం ఉంటుందన్నారు. మాకు ఇంకా మధ్యాహ్న భోజనం అమలు చేయడం లేదు. వెంటనే అమలు చేస్తే దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ప్రయోజనంగా ఉంటుంది.

– దాసరి శిరీష, హెచ్‌ఈసీ సెకండీయర్, రాఘవపట్నం

ఉత్తర్వులు అందలేదు

జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని గతేడాది ప్రభుత్వ ప్రకటించింది.అందుకోసం అవసరమైన మౌలిక వసతులు, విద్యార్థుల సంఖ్య, వంట గదులు, సామగ్రికి ప్రతిపాదనలు అడిగితే నివేదికలు పంపించాం. భోజనం అమలు విషయంలో అప్పట్లో చర్చ జరిగింది. ఇప్పటికీ ఎలాంటి ఉత్తర్వులు అందలేదు.

– సుహాసిని ఆర్‌జేడీ డీఐఈ, ఉమ్మడి జిల్లా డీఐఈవో

గరం గరం



జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన ప్రజాప్ర

సాక్షిప్రతినిధి, కరీంనగర్:

కరీంనగర్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవార
గరంగరంగా సాగింది. రెండున్నర గంటల పాటు సాగిన స
సమావేశంలో ముచ్చటగా మూడు అంశాలపైనే చర్చజరిగిం
అధికార, విపక్ష పార్టీల ప్రజాప్రతినిధుల పరస్పర వ్యాఖ్యల
విమర్శలు పలుమార్లు ఉద్రిక్తతకు దారి తీశాయి. ప్రభుత్వం
లు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పాలన పారదర్శక
ఉందంటూ అధికార పార్టీ సభ్యులు మాట్లాడగా.. ప్రతిపక్ష స
లు పోలీసు కేసులు, పథకాల అమలులో లొసుగులు ఉన్నా
యంటూ విమర్శలు చేయడం.. ఈ రెండు అంశాలపై వాదో
వాదాలు జరగడం పదే పదే అంతరాయం కలిగించింది. పె
నేరెళ్ల పోలీసుల కేసులపై చాలాసేపు దుమారం రేగింది. జెడ్
చైర్మన్ తుల ఉమ అధ్యక్షతన జరిగిన ఈ సర్వసభ్య సమావే
రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్ ఎ
అతిథిగా హాజరయ్యారు. అయితే రెండున్నర గంటల పాటు
జరిగిన సమావేశంలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యంలపైన్నే
చర్చించడంతోనే సమావేశం ముగిసింది. కాగా ఈ సారి కూ
సిద్దిపేట, వరంగల్ అర్బన్, జయశంకర్ భూపాలపల్లి తదిత
జిల్లాల నుంచి ఉన్నతాధికారులు హాజరు కాకపోగా, కీలకమై
జెడ్పీ సమావేశానికి అందరూ హాజరయ్యేలా సర్క్యులర్ జా
చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ మంత్రి ఈటల రాజే
ర్‌ను కోరారు.

తెరపైకి పెద్దపల్లి, నేరెళ్ల కేసుల వివాదం..

జెడ్పీ సమావేశంలో చర్చలో భాగంగా కాటారం, మంథని
ముత్తారం జెడ్పీటీసీ సభ్యులు చల్లా నారాయణరెడ్డి, చొప్పరి
సదానందం లేచి పెద్దపల్లిలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ
చరిత్రలో ఎక్కడ లేనంతగా ఒకేసారి మాజీ మంత్రి శ్రీధర్‌బ
సహా 300 మందిపై అన్యాయంగా కేసులు పెట్టారన్నారు. దీ
టీఆర్‌ఎస్ సభ్యులు లేచి వారితో వాగ్వాదానికి దిగారు. దీంత
లో ఉన్న మంథని ఎమ్మెల్యే పుట్ట మధు జోక్యం చేసుకోని సీ
డౌన్‌డౌన్ అన్న వారిపైనే కేసులు పెట్టారని అందులో టీఆర్
పార్టీకి చెందిన గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్‌పై కూడా
నమోదయ్యిందని వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎ
సభ్యులు మళ్లీ లేచి ''మేం డౌన్ డౌన్ అన్నందుకే కేసులు పెట
కాంగ్రెస్ డౌన్ డౌన్ అన్న టీఆర్‌ఎస్ నేతల మీద ఎందుకు పె
దని'' ప్రశ్నించారు. ఈ అంశంపై వాడీవేడిగా చర్చ జరుగుత

దేశంలో అన్నింటికి సంఘాలున్నాయి.. కానీ రైతులకే లే
గాలం శ్రమించిన రైతులకు ఒక్కోసారి కనీస మద్దతు ధ
దక్కని దాఖలాలు కూడ ఉన్నాయి.. అందుకే ఆ దుస్థితి
రైతును గట్టెక్కించేందుకు ప్రభుత్వం రైతు సమన్వయ స
లు ఏర్పాటు చేస్తోంది. యాచించే స్థాయి నుంచి రైతుల
శాసించే స్థాయికి ఎదగాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఈ
లు రాజకీయాలకు అతీతంగా వ్యవసాయ ప్రాధాన్యం
లో నియమించబడతాయి. రైతు సమన్వయ సమితిలకు
విశేషాధికారాలు ఉంటాయి. వీటి కింద రూ.6,500 కోట
లా ప్రభుత్వం బడ్జెట్లోనే పెట్టింది. ప్రభుత్వం ఇప్పటికే

.. జెడ్పీ సమావేశం





ఆందోళన చేస్తున్న సభ్యులను శాంతింపజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ

- టీఆర్‌ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వాదం
- తెరపైకి పెద్దపల్లి, నేరెళ్ల కేసుల వ్యవహారం
- 'నరహంతకులు' వ్యాఖ్యపై అరగంట దుమారం
- టి.జీవన్‌రెడ్డి, గంగుల కమలాకర్‌ల వాదోపవాదం
- రెండున్నర గంటలు.. మూడే అంశాలపై చర్చ
- మూడు జిల్లాల నుంచి అధికారుల గైర్హాజర్
- జెడ్పీ నిధుల కోసం ఢిల్లీకి తీసుకెళ్లాలన్న ఉమ
- రెండేళ్లలో కరీంనగర్ రాష్ట్రానికి ఆదర్శం అవుతోంది
- యాచించే స్థాయినుంచి శాసించే వరకు రైతు ఎదగాలి
- అందుకే రైతు సమన్వయ సమితిల ఏర్పాటు..
- మంత్రి ఈటల రాజేందర్



కాంగ్రెస్ జెడ్పీటీసీ సభ్యులను నిలదీస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

సమయంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లేచి అక్రమ కేసుల గురించి ప్రస్తావించాల్సి వస్తే అందులో కాంగ్రెస్ ప్రభుత్వమే ముందు వరుసలో ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కమలాకర్ వ్యాఖ్యలపై స్పందించిన సీఎల్‌పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి లేచి కాంగ్రెస్ పార్టీ నరహంతుకుల పార్టీగా అభివర్ణించిన ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణ చెప్పి మాటలను ఉపసంహరించు

టీఆర్‌ఎస్, కాంగ్రెస్ సభ్యుల బాహాబాహీ..

మహాముత్తారం, మానకొండూరు జెడ్పీటీసీ సభ్యులు మందల రాజిరెడ్డి, సుగుణాకర్‌లు లేచి టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎలాంటి స్వార్థం లేకుండా పని చేస్తోందని, కాంగ్రెస్ సభ్యులకు కూడ సబ్సిడీ ట్రాక్టర్లు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ పనికైనా ఎంపీటీసీల, జెడ్పీటీసీల చుట్టూ తిరుగుతూ లంచాలు ఇస్తేనే పనులు జరిగేవని ఇప్పుడు అలాంటి పరిస్థితులే లేవనడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ సభ్యులు లేచి టీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నింటి ల్లో లాబీయింగ్ చేస్తుందని అన్నారు. టీఆర్‌ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకోవడంతో కాసేపు రసాభాసా సాగింది.

కోవాలని పేర్కొనడంతో కొద్దిసేపు వారిద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగా ఎవరు నరహంతక పాలన చేస్తున్నారో ప్రజలకు తెలుసన్న జీవన్‌రెడ్డి, ఒకే నెంబర్‌పై పది లారీలను నడుపుతున్న ఇసుక మాఫియా వెనుక ఉన్నారో చెప్పాలని నిలదీశారు.

రైతు సమన్వయ సమితిలపై చర్చ

ఇదిలా వుండగా రైతు సమన్వయ సమితిల ఏర్పాటుపై ప్రభుత్వ జీవో విడుదల సందర్భంగా సమావేశంలో చర్చ జరిగింది. జెడ్పీ సమావేశంలో పలు అంశాలపై అధికార, ప్రతిపక్ష సభ్యులను మాట్లాడించడం, సమన్వయ పరచడంలో చైర్‌పర్సన్ కీలకంగా వ్యవహరించారు. మధ్యాహ్నం తర్వాత మరో సమావేశం ఉన్నందున సమావేశం వాయిదా వేయడంపై కొంతసేపు చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రి ఈటల రాజేందర్, జెడ్పీ చైర్మన్ తుల ఉమ, ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, నారదాసు లక్ష్మణరావులతో పాటు ఎమ్మెల్యేలు టి.జీవన్ రెడ్డి, గంగుల కమలాకర్, పుట్ట మధు, కరీంనగర్, జగిత్యాల కలెక్టర్లు సర్ఫరాజ్ అహ్మద్, శరత్‌లు, రాజన్న సిరిసిల్ల డీఆర్‌వో జీవీ శ్యాంప్రసాద్ లాల్‌లు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు తన్నీరు శరత్‌రావు, బిల్ల వెంకటరెడ్డి, సిద్ధంవేణు, పొద్దుటూరి సంజీవరెడ్డి, కందుల సంధ్యారాణి, శోభారాణి, యాట దివ్య, ఊట్ల రమ, లచ్చిరెడ్డి, ఇప్పనపెల్లి సాంబయ్య, జమున, ఎడ్ల సుగుణాకర్, కోఆప్షన్ సభ్యుడు జమీలోద్దీన్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వచ్చే రెండేళ్లలో రాష్ట్రానికే ఆదర్శంగా కరీంనగర్

వేల కోట్ల రుణమాఫీ చేసింది. నాలుగో విడతలో అక్కడక్కడ ఆలస్యం జరుగుతుండటానికి నకిలీ పాసు పుస్తకాలే కారణం. పూర్వ కరీంనగర్, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 15 నుంచి 18 శాతం బోగస్, నకిలీ పాసు పుస్తకాలున్నట్లు తేలింది. అయినా వాటన్నింటిని కొలిక్కి తెస్తున్నాం. ఎల్లంపల్లి మిడ్‌మానేరుతో అనుసంధానం అవుతుంది. ఎల్‌ఎండీ ద్వారా ఇప్పటికే 24 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. ఈ అనుసంధానం ద్వారా రెండేళ్లలో మరో 24 టీఎంసీల నీరు చేరడం ద్వారా 2018లో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందితే ఉమ్మడి కరీంనగర్ జిల్లా సస్యశ్యామలం కానుంది. కరీంనగర్ వాటర్ హబ్, ధాన్యాగారంగా మారనుంది. ఒకప్పుడు రాష్ట్రంలో 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు ఉంటే.. ఇప్పుడు 17 లక్షల మె.టన్నుల సామర్థ్యం గల గోదాములు నిర్మించుకున్నాం. విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేసి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి వసతులు సమకూర్చుకున్నాం. రోడ్లు, భవనాల నిర్మాణం, పాఠశాల అదనపు గదులు, ఫర్నిచర్‌ల కోసం వరదలా నిధులను ఖర్చు చేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అందరూ సహకరించాలి.

జెడ్పీ సమావేశంలో ఈటల రాజేందర్, రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి

పాలన పారదర్శకంగా ఉండాలి



ప్రభుత్వ పాలన, పథకాల అమలు పారదర్శకంగా ఉండాలి. రైతు సమన్వయ సమితిల ఏర్పాటులో రాజకీయ ప్రమేయం ఉండకూడదు. జీవోల పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే మాత్రం అనుమానాలకు తావుంది. తాగునీరు, సాగునీరు రంగంలో మొదటి నుంచి కరీంనగర్ మొదటి స్థానంలో ఉంది. ప్రాజెక్టులకు కాంగ్రెస్ హయాలలోనే బాటలు పడ్డాయి. ఆ అభివృద్ధి బాటలే ఈ రోజు ఫలితాలిస్తున్నాయి. ఎకరానికి రూ.4 వేల పెట్టుబడి ఆహ్వానించదగ్గ విషయం. గిట్టుబాటు ధరపైనా దృష్టి పెట్టాలి.

– తాటిపర్తి జీవన్‌రెడ్డి, జగిత్యాల, ఎమ్మెల్యే

రైతులు సంతోషంగా ఉన్నారు



నిన్న విడుదల చేసిన జీవో నం. 39 తో రైతులు సంతోషంగా ఉన్నారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం యాసంగిలో ఇచ్చిన నీరు గత ప్రభుత్వాల చరిత్రలో ఎప్పుడు ఇవ్వలేదు. డి– 83 , డి 86 లలో నీళ్లు ఇచ్చిన ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే. రైతు సమన్వయ సమితిలో భాగంగా రెవెన్యూ గ్రామాలుగా విభజించిగా కరీంనగర్ మండలంలో 14, కొత్తపల్లి మండలంలో 12 రెవెన్యూ గ్రామాలు ఉండగా ఆ సమితిలో ఒక్కరు కూడా మహిళలు లేరు.

– గంగుల కమలాకర్, కరీంనగర్, ఎమ్మెల్యే

పారదర్శకంగా పాలన



ప్రతిపక్ష పార్టీలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిలో రాజకీయ ప్రమేయం ఉంటుందని అనడం సిగ్గుచేటు. తెలంగాణ ప్రభుత్వం ఆవిర్భావం నుంచి రాష్ట్రంలో అన్ని పథకాల్లో రాజకీయ ప్రమేయం తగ్గింది. పథకాల అమలులో ఎమ్మెల్యేలు జోక్యం ఎక్కడాలేదు. రాష్ట్రంలో 1, 2 పార్టీలు తప్ప అందరూ సంతోషంగా ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై భూసేకరణ జరుగుతున్న సందర్భంగా ఏ గ్రామాల్లో ఒక్కరు కూడా ఇబ్బంది పడటం లేదు.

– పుట్టమధు, మంథని, ఎమ్మెల్యే

జెడ్పీ నిధుల కోసం ఢిల్లీకి తీసుకెళ్లండి



గతంలో సంవత్సరానికి రూ.135 నుంచి రూ.140 కోట్ల మేరకు జిల్లాలో అభివృద్ధి చేసేందుకు నిధులు వచ్చేవి. ఇప్పుడు ఆ నిధులు రావడం లేదు. నిధుల లేమి కారణంగా ఆయా మండలాల్లో ప్రజలకు దూరంగా జెడ్పీటీసీలు ఉంటున్నారు. అభివృద్ధి పనులు చేయలేకపోతున్నాం. కొంత మంది సభ్యులతో సమావేశం నిర్వహించి బృందంగా ఢిల్లీలోని కేంద్ర మంత్రిని కలిపించి నిధుల వచ్చేలా ఆర్థిక మంత్రి గారు చొరవ చూపాలి.

– తుల ఉమ, జెడ్పీ చైర్‌పర్సన్

మూలరంగం అభివృద్ధే.. దేశాభివృద్ధి



దేశంలో రైతాంగంలో మూలరంగం అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. రైతుల సమస్యల పరిష్కారానికి వారే సొంతంగా నిర్ణయాలు తీసుకునే విధంగా రైతు సమన్వయ సమితి ఉండాలి. రైతుల శక్తిని సంఘటితం చేయాలి. తెలంగాణలో వ్యవసాయాన్ని ఒక పండుగలాగా చేసుకోవాలి. జాతికి జీవనాడి రైతే. గత ప్రభుత్వాలు రైతుల విషయంలో నిర్లక్ష్యం చేశాయి. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం రైతు సమన్వయ సమితి ఏర్పాటు చేయడంతో వ్యవసాయం అభివృద్ధి చెందుతుంది.

– నారదాసు లక్ష్మణరావు, ఎమ్మెల్సీ

నష్టపరిహారం రాలేదు

గతంలో కాటారం మండలంలో వర్షాలతో పత్తి పంట పూర్తిగా మునిగిపోవడంతో తెలంగాణ ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తామని చెప్పగా సంవత్సరం గడిచిన ఇంత వరకు నష్టపరిహారం రాలేదు. నష్టపరిహారం వెంటనే ఇప్పించాలి. రుణమాఫీ విషయంలో వడ్డీలు రెండింతలై అసలు కంటే ఎక్కువ రైతులు కట్టాల్సి వస్తోంది. 2014 సంవత్సరంలో 40 వేలు ఉన్న అప్పు 2017 సంవత్సరం నాటికి రూ. 1,14000అయ్యింది. రుణమాఫీని ఒకేసారి విడుదల చేస్తే బాగుంటుంది.

– చల్లాసత్యనారాణరెడ్డి, కాటారం జెడ్పీటీసీ, కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్

జగిత్యాల | బుధవారం | ఆగస్టు | 30 | 2017
సాక్షి

బిర్యానీ, ఐస్‌క్రీమ్ కేంద్రాలపై టాస్క్‌ఫోర్స్ దాడి

- కుళ్లిన మాంసం, ప్రమాదకర రసాయనాల పట్టివేత
- శివస్ బిర్యానీ పాయింట్.. ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రం సీజ్


కుళ్లిన పదార్థాలను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

కరీంనగర్‌క్రైం : కరీంనగర్ జిల్లాకేంద్రం కోర్టుచౌరస్తాలోని శివస్ బిర్యానీహౌస్‌పై మంగళవారం సాయంత్రం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. కుళ్లిన మాంసంతో బిర్యానీ తయారుచేస్తుండగా.. రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నగరానికే చెందిన దూలం శివశంకర్ శివస్ పేరుతో బిర్యానీ హౌస్‌ను నిర్వహిస్తున్నాడు. అందులో కుళ్లిన, పాచిపోయిన, దుర్వాసన వస్తున్న మాంసం, ఇతర పదార్థాలు వినియోగించి బిర్యానీ తయారు చేస్తున్నాడు. పక్కా సమాచారంతో అధికారులు దాడులు చేయగా.. 10 రోజులక్రితం కోసిన మాంసం, కుళ్లిన పదార్థాల్లో సుగంధద్రవ్యాలు ఉపయోగించి.. వేడిచేసి వండుతున్నారు. వంటగది దుర్వాసన వస్తున్నా.. కనీస జాగ్రత్తలు తీసుకోలేదని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అమృతశ్రీ గుర్తించారు. బిర్యానీ హౌస్‌ను సీజ్ చేసి ఆహారపదార్థాలను ల్యాబ్‌కు పంపారు.

ఐస్‌క్రీం తయారీ కంపెనీలో..

రాంనగర్‌లో కృష్ణ జిల్లా పామర్రు మండలకేంద్రానికి చెందిన దారపునేని కృష్ణ క్వాలిటీఫన్ పేరుతో ఐస్‌క్రీమ్ కంపెనీ నిర్వహిస్తున్నాడు. ఇందులో నాసిరకం, ప్రమాదకర రసాయనాలు వినియోగిస్తున్నాడు. పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడులు చేయగా.. ఐస్‌క్రీమ్ కంపెనీకి అనుమతులే లేవని తెలుసుకుని విస్తుపోయారు. నాసిరకం పదార్థాలు వినియోగించి ఐస్‌క్రీమ్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. కంపెనీ లోగో కవర్లను స్థానికంగానే తయారుచేస్తున్నట్లు తెలుసుకున్నారు. కంపెనీలో నిల్వ చేసిన ఐస్‌క్రీమ్‌ను సీజ్ చేశారు. కంపెనీని సీజ్ చేసి నిర్వాహకుడిపై కేసు నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

కోతిరాంపూర్‌లో బూజుతోపచ్చళ్లు

కోతిరాంపూర్‌లో: జడల సదానందం అనేవ్యక్తి తన ఇంట్లోనే పచ్చడి తయారు చేస్తున్నాడు. ఇందులో కల్తీ పదార్థాలు వినియోగిస్తున్నారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేయగా.. బూజుపట్టి.. పాచిపోయిన పచ్చడి కనిపించింది. వాటికి అయిల్, కలర్స్, ఇతర పదార్థాలు కలిపి మళ్లీ కొత్తగా పచ్చళ్లు తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సుమారు ఐదు క్వింటాళ్ల బూజుపట్టి, పాచిపోయిన పచ్చళ్లను స్వాధీనం చేసుకున్నారు. సదానందంపై కేసు నమోదు చేశారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఎస్సైలు కిరణ్, సంతోష్, నాగరాజు, ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ అమృతశ్రీ, పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పోరు


రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థులు

హుజూరాబాద్: పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ మాట్లాడారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌పై ఆధారపడి రాష్ట్రవ్యాప్తంగా 14 లక్షల మంది విద్యార్థులు ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్, డిగ్రీ, వివిధ వృత్తి విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో వేధిస్తున్నాయని వివరించారు. జిల్లాకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రూ.56 కోట్లు రావాల్సి ఉందని గుర్తుచేశారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు తోకల మహేష్, సహాయ కార్యదర్శి బత్తుల అనిల్, జిల్లా నాయకులు బండారి భరత్, నిమ్మల రంజిత్, శ్రీనివాస్, శ్రీకాంత్, బల్లుల రాజు, రమేష్, సాయి, శ్రావన్, రమ్య, జ్యోతి, స్రవంతి, శ్రావ్య, కావ్య, అనూష తదితరులు ఉన్నారు.

అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు


అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు వద్ద గుమిగూడిన జనం

మేడిపెల్లి(వేములవాడ): మేడిపెల్లి మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పక్కకు ఒరిగిపోయింది. ఇందులో ప్రయాణిస్తున్న విద్యార్థులతోపాటు ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. జగిత్యాల నుంచి మేడిపెల్లి, కొండాపూర్, భీమారం మీదుగా గోవిందారం వరకు బస్సు వెళ్తోంది. ఇందులో ఉదయం, సాయంత్రం పాఠశాల, కళాశాలలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా ప్రయాణిస్తుంటారు. ఎప్పటిలాగే మంగళవారం సాయంత్రం బస్సు దాదాపు 100 మందికిపైగా విద్యార్థులు, ప్రయాణికులతో బయల్దేరింది. కొండాపూర్ శివారులో రోడ్డు పక్క గుంత ఉండడంతో అదుపుతప్పి పక్కకు ఒరిగింది. దీంతో ఒక్కసారిగా విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. బస్సు నుంచి కిందికి దిగారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. విషయం తెలిసిన గ్రామస్తులు, చుట్టుపక్కలవారు వచ్చి విద్యార్థులను, ప్రయాణికులను వేరే బస్సులో వారి వారి గ్రామాలకు తరలించారు.

దుర్శేడ్‌లో ఒకరికి డెంగీ లక్షణాలు

- కొత్తపల్లి వైద్యాధికారి వంశీకృష్ణ వెల్లడి

కొత్తపల్లి(కరీంనగర్): కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలో ఒకరికి డెంగీ లక్షణాలు కనిపించాయి. గ్రామానికి చెందిన బత్తిని తిరుపతికి డెంగీ లక్షణాలున్నట్లు పరీక్షల్లో నిర్ధరణ అయ్యిందని కొత్తపల్లి వైద్యాధికారి వంశీకృష్ణ తెలిపారు. కొత్తపల్లి పీహెచ్‌సీని 'సాక్షి' మంగళవారం విజిట్ చేయగా.. ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సందర్శన సమయంలో వైద్య సిబ్బంది అంతా మీజిల్స్, రుబెల్లా టీకాల విధుల్లో ఉన్నారు. స్టాఫ్‌నర్స్, మరో ముగ్గురు ఉద్యోగులు ఆసుపత్రిలో ఉన్నారు. అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయి. ఇన్సూలిన్ మాత్రం లేదని ఫార్మసిస్టు బాపురెడ్డి తెలిపారు. అయితే కంటి సంబంధిత వ్యాధితో బాధపడుతున్న తిరుపతికి డెంగీ సోకినట్లు నిర్ధరణ అయిందని పేర్కొన్నారు.

పీఎఫ్ జమచేయడం లేదని ఫిర్యాదు

సోలార్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీ నిర్వాకం


కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న కార్మికులు

టవర్‌సర్కిల్: గోదావరిఖని ముస్త్యాలలోని సోలార్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీలో పనిచేస్తున్న 143 మంది కాంట్రాక్టు కార్మికులకు పీఎఫ్ డబ్బులు జమచేయడం లేదని బాధితులు మంగళవారం పీఎఫ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శివశంకర్ ఎంటర్‌ప్రైజెస్ ఏజెన్సీకి సంబంధించిన కాంట్రాక్టర్ ఆకుల కిరణ్ 2015 నుంచి ప్రతి కార్మికుని వద్ద రూ.1050 చొప్పున పీఎఫ్ కట్‌చేస్తున్నా.. కార్యాలయంలో మాత్రం జమచేయడం లేదన్నారు. దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. అడిగితే పీఎఫ్ నంబర్ ఎన్‌జడ్‌కెఆర్‌ఎన్ 1069096 ద్వారా డబ్బులు చెల్లిస్తున్నట్లు బుకాయిస్తున్నారని వెల్లడించారు. తమకు అనుమానం వచ్చి పీఎఫ్ కార్యాలయంలో సంప్రదించగా.. పైసా కూడా చెల్లించలేదని తెలిసిందన్నారు. కంపెనీ నుంచి అర్ధంతరంగా తొలగిస్తే తాము పీఎఫ్‌కు నోచుకునే అవకాశం లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు ఏజెన్సీ కాంట్రాక్టు గడువు రెండు నెలల్లో ముగుస్తుందని, వెంటనే చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో బి.దీక్షిత్, పి.శంకర్ తదితరులు ఉన్నారు.

పట్టపగలే భారీ చోరీ

- రూ.ఏడు లక్షలు ఎత్తుకెళ్లిన దొంగలు
- క్లూస్‌టీంతో పోలీసుల విచారణ


దొంగలు పగులగొట్టిన బీరువా

సిరిసిల్లక్రైం: పట్టపగలే దొంగల బీభత్సం సృష్టించారు. తాళమేసి ఉన్న ఓ ఇంట్లో చొరబడి రూ.ఏడు లక్షలు ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన జిల్లా కేంద్రంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. జిల్లాకేంద్రానికి చెందిన పరిచేవర్ జయరాం కాంట్రాక్టర్. మంగళవారం పనిమీద బయటకు వెళ్లాడు. అతడి భార్య రాధిక వైశ్యభవన్‌లో నిర్వహించే పూజలకు వెళ్లింది. కాసేపటికే జయరాం తల్లికూడా ఇంటికి తాళమేసి వెళ్లింది. ఇదే అదునుగా భావించిన దుండగులు తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి బీరువాలో దాచిపెట్టిన నగదును అపహరించుకుపోయారు. మధ్యాహ్నం సమయంలో అత్తాకోడళ్లు ఇంటి కొచ్చి చూడగా.. తలుపులు తీసి ఉన్నాయి. లోపలికి వెళ్లి బీరువా తెరిచిచూడగా అందులోని రూ.ఏడు లక్షలు కనిపించలేదు. దీంతో లబోదిబోమంటూ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై శేఖర్, కానిస్టేబల్ చంద్రమౌళి జయరాం ఇంటికి చేరుకుని పరిశీలించారు. క్లూస్‌టీంను రప్పించి వేలిముద్రలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పంచాయితీ చేసిన పెద్దమనుషుల అరెస్ట్

- వృద్ధురాలిపై లైంగికదాడికి యత్నం కేసు

వీణవంక(హుజూరాబాద్): మండల కేంద్రానికి చెందిన ఓ వృద్ధురాలు (70)పై లైంగికదాడికి యత్నించిన నిందితుడికి అనుకూలంగా పంచాయితీ చేసిన ఆరుగురు పెద్దమనుషులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై దామోదర్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఆగస్టు 15న రాత్రి వృద్ధురాలు ఆరుబయట ఉండగా.. అదే గ్రామానికి చెందిన కమిండ్ల ప్రసాద్ (42) లైంగికదాడికియత్నించాడు. ఆమె కేకలువేయడంతో పారిపోయాడు. ఈ విషయం బయటకు పొక్కకుండా పెద్దమనుషులు పంచాయితీ చేశారు. బాధితురాలి బంధువులు ఫిర్యాదుచేయగా.. ప్రసాద్‌తోపాటు పెద్దమనుషులపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం ఆరుగురు పెద్దమనుషులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. నిందితుడు ప్రసాద్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

అదుపు తప్పిన 'భగీరథ' లారీలు


రోడ్డుకిందకు దూసుకెళ్లిన లారీ

గంగాధర(చొప్పదండి): కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారిలో కురిక్యాల, కొండన్నపల్లి సమీపంలో వరద కాలువకు ఇరువైపులా రెండు లారీలు అదుపు తప్పి రోడ్డుకిందకు దూసుకెళ్లాయి. ఈ రెండింటికీ తృటిలో భారీ ప్రమాదం తప్పింది. ఓ లారీ రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయ బావి అంచులవరకూ వెళ్లి తుమ్మచెట్టును ఢీకొని ఆగిపోయింది. మరో లారీ వ్యవసాయ బావి అంచులవరకూ వెళ్లి ఆగిపోయింది. మిషన్ భగీరథ పనులకు సంబంధించిన పైపులతో వెళ్తున్న ఓ లారీ కురిక్యాల వైపున్న మూలమలుపు వద్ద అదుపుతప్పింది. మిషన్ భగీరథకే వినియోగిస్తున్న పైపులబెండళ్లతో వెళ్తున్న మరో లారీ కరీంనగర్ వైపు వెళ్తూ.. కొండన్నపల్లి వద్ద అదుపుతప్పింది. వేపచెట్టు లేకుంటే లారీ బావిలో పడిపోయేదని, ఈ రెండు ప్రమాదాలకూ డ్రైవర్ల నిర్లక్ష్యమేనని స్థానికులు పేర్కొంటున్నారు.

'ప్రతిమ'లో అరుదైన శస్త్రచికిత్స


కణతి


శంకరమ్మతో వైద్యులు

కరీంనగర్ రూరల్: కరీంనగర్ మండలం నగునూరులోని ప్రతిమ ఆస్పత్రి వైద్యులు ఓ మహిళకు మంగళవారం అరుదైన శస్త్రచికిత్స చేసి.. గుండెలోని వాల్వ్‌లో ఉన్న కణతి తొలగించి ప్రాణాలు కాపాడారు. వివరాలను ఆస్పత్రి కార్డియాలజిస్ట్ రవీందర్‌రెడ్డి వెల్లడించారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూరుకు చెందిన కంది శంకరమ్మ(50)కు 15 రోజులక్రితం జ్వరం వచ్చింది. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకుంది. వారంక్రితం అస్వస్థతకు గురికావడంతో ప్రతిమ ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యులు స్కానింగ్ చేయగా.. శంకరమ్మ గుండె వాల్వ్‌లో కణితి ఉన్నట్లు గుర్తించారు. ఈనెల 26న కార్డియాలజిస్ట్ రవీందర్‌రెడ్డి, జిల్‌జిత్ అరోరా ఆధ్వర్యంలో వైద్యులు హరీష్ బద్నామీ, నితిన్‌బోల్కర్, ప్రసాద్ తదితరులు దాదాపు నాలుగు గంటలపాటు శస్త్రచికిత్స చేసి కణతిని తొలగించారు. బినయ్‌ట్యూమర్‌గా పేర్కొనబడే ఈ కణతి దాదాపు టెన్నిస్‌బాల్ సైజులో ఉంది. ప్రస్తుతం శంకరమ్మ ఆరోగ్యంగా ఉందని, బుధవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేస్తామని వైద్యులు రవీందర్‌రెడ్డి తెలిపారు.

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి







జబ్‌హరీ..మెట్‌సెజల్: దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30

లై : శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00

ఫిదా: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00

దర్శకుడు: నటరాజ్(జగిత్యాల–221263) 11.00, 2.00, 6.00, 9.00

నేనే రాజు నేనే మంత్రి: శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

విఘ్నేశ్వరుడికి విశేష పూజలు



రాయికల్: పూజల్లో పాల్గొన్న మహిళలు



మేడిపల్లి: భీమారంలో కింగ్‌మేకర్స్ యూత్ గణపతి

రాయికల్: స్థానిక మేరు సంఘం అధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాధుని వద్ద మంగళవారం మహిళలు కుంకుమపూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజారెడ్డి, ఏఎంసీ చైర్మెన్ ఎనుగందుల ఉదయశ్రీ, ఎంపీటీసీ బూర్గుల రాజేందర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

సారంగాపూర్:సారంగాపూర్ మండలంలో వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. సారంగాపూర్ శ్రీసీతారామాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు ఘనంగాపూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం మండలంలోని కోనాపూర్ ఛత్రపతి యూత్ ఏర్పాటు చేసిన మండపంలో అన్నదాన కార్యక్రమం జరగింది. పెంబట్లలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో , సారంగాపూర్‌లో పద్మశాలి సేవాసంఘం ఆధ్వర్యంలో వినాయక మండపాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మేడిపెల్లి: మండలంలోని భీమారంలో కింగ్ మేకర్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పర్యావరణ వినాయకుడి విగ్రహం ఆకట్టుకుంటోంది. ఇందులో మొత్తం థర్మాకోల్‌తో తయారు చేసిన వినాయకుడితో పాటు మట్టితో తయారు చేసిప వినాయకుడిని ఇందులో ప్రతిష్టించారు. పర్యావరణనాన్ని కాపాడాలన్న ఉద్దేశ్యంతో మొక్కలు, పూలతో అలంకరించడం ఆకట్టుకొంటుంది.

జాతీయ క్రీడా దినోత్సవ ర్యాలీ

జగిత్యాలటౌన్: జిల్లా కేంద్రంలో బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి పాలొన్నారు. కార్యక్రమంలో జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ పడాల విశ్వప్రసాద్, ఓల్డ్ హైసూ్కల్ ప్రధానోపాధ్యాయుడు పద్మాకర్, పీడీ, పీఈటీలు రవికుమార్, నిరంజన్, కృష్ణప్రసాద్, అజయ్, వేణు, సమంత్, సుమిత్, సామ్రాట్, క్రీడాకారులు పాల్గొన్నారు.

పీఈటీలకు సన్మానం

రాయికల్: స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని పీఈటీ, క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ మోర హన్మాండ్లు, అధ్యక్షుడు బత్తిని భూమయ్య, సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాలరూరల్: జగిత్యాల పట్టణంలోని గ్రామపంచాయతీకి చెందిన జవ్వాజి గంగాధర్ (65) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా బుధవారం ఆయన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట కొడిమ్యాల సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండ శంకర్, ధరూర్ ఎంపీటీసీ శీలం సురేందర్ ఉన్నారు.

'చలో హైదరాబాద్' పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల: హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 2, 3న జరిగే అఖిల భారత సదస్సు విజయవంతం చేయాలని పౌరహక్కుల సంఘం సభ్యులు కోరారు. సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ప్రజా స్వేచ్ఛకోసం పౌరహక్కుల సాధన కోసం వనరుల దోపిడీని అరికట్టేందుకు ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కుల సాధన కోసం ప్రజాఉద్యమాలపై ప్రభుత్వ అణిచివేతకు వ్యతిరేకంగా సదస్సు జరుగుతుందన్నారు. పౌరసంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఏనుగు మల్లారెడ్డి, కోశాధికారి చుక్క గంగారెడ్డి, కార్యవర్గ సభ్యులు వేల్పుల బాలయ్య, ఉప్ప రాజు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

జగిత్యాల: పట్టణంలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కిషన్, వైస్ ప్రిన్సిపాల్ అశోక్, రాజేశ్, తిరుపతి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

జగిత్యాల: జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ న్యూ హైస్కూల్‌లో సోషల్ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో సుమారు 50మంది పేద విద్యార్థులకు ఉచిత ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామి అధ్యక్షుడు సోయబ్ ఉల్ హక్, సమీ, సలాఉద్దీన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం



నిమజ్జనానికి తరలుతున్న గణేశుడు

బీర్‌పూర్: మండలంలోని కొల్వాయి గ్రామంలో మంగళవారం వినాయక నిమజ్జనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని బాలగణపతి మండలి యూత్, యువసేన యూత్, ఎస్సీకాలనీలోని యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. సర్పంచ్ సులోచన, ఎంపీటీసీ చెట్ల జల, సింగిల్ విండో చైర్మన్ పాత రమేష్, టీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు రామకిష్టు గంగాధర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రారంభమైన పాఠశాల క్రీడలు

సారంగాపూర్: మండలంలో మండల స్థాయి పాఠశాల క్రీడలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ పోటీలను స్థానిక వైస్ ఎంపీపీ కోండ్ర రాంచంద్రారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో కాంతయ్య, సర్పంచులు తోడేటి శేఖర్‌గౌడ్, గుర్నాథం లక్ష్మీ, ఎంపీటీసీ లక్ష్మీరాజం, హెచ్‌ఎం జానకి, కస్తూర్బా బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ శిరీష, ఉపసర్పంచులు విద్యాకమిటీ చైర్మన్ రవీందర్‌గౌడ్, పీఈటీలు భాస్కర్‌రెడ్డి, మల్లీశ్వరీ, షాబుద్దీన్, జీవన్, వాణి పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల హరితహారం



మొక్కలు నాటుతున్న రేషన్‌డీలర్లు

మేడిపెల్లి: మండలంలోని దేశాయిపేటలో రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో మంగళవారం హరితహారం నిర్వహించారు. దేశాయిపేటలో ఐకేపీ కొనుగోలు కేంద్రం సమీపంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్, ఎంపీడీవో హరికిషన్, ఫుడ్ఇన్‌స్పెక్టర్ మాధవి, డీటీసీఎస్ హరికిరణ్, డీటీ కృష్ణ, సర్పంచ్ దొంతి వనిత, ఎంపీటీసీ ఇట్టెడి రాజరెడ్డి, ఆర్‌ఐలు రాజశేఖర్, గౌస్, వీఆర్‌వో గణేష్‌తో అన్నాడి జలపతిరెడ్డి, నాగరాజుతో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

Zone Guide

సమావేశాలు

మేడిపెల్లి: మండలంలోని కట్లకుంటలో భారత్, వెంకట్రావుపేటలో గాయిత్రి, దేశాయిపేటలో ప్రగతి, దమ్మన్నపేటలో ఆంజనేయ గ్రామైఖ్య సంఘాల సమావేశం బుధవారం ఉంటుందని ఆయా గ్రామాల వీవోఏలు తెలిపారు.

మేడిపెల్లి: మండల కేంద్రంలో గల ఉపాధిహామీ కార్యాలయంలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం ఉంటుందని ఏపీవో గంగ లక్ష్మణ్ తెలిపారు.

వైద్యసేవలు

మేడిపెల్లి: మండలంలోని అన్ని గ్రామాలలో గల హెల్త్ సబ్ సెంటర్లలో బుధవారం చిన్నపిల్లలకు, గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్లు మండల వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు.

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా స్వామిగౌడ్



మేడిపెల్లి: మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొండాపూర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరిపెల్లి స్వామిగౌడ్‌ను నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటకం మృత్యుంజయం, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్ నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు.

ఇంటర్వ్యూ



హకీమ్

అంశం : రేషన్ సరుకులు

డెప్యూటీ తహసీల్దార్, రాయికల్

రాయికల్:

ప్రశ్న: రాయికల్ మండలంలో ఎన్ని రేషన్ దుకాణాలున్నాయి?

జవాబు: మండలంలోని 27గ్రామాల్లో 40 రేషన్ దుకాణాలున్నాయి.

ప్రశ్న: రేషన్ దుకాణాల సమయపాలన ఏంటి? ఎక్కడ రేషన్ దుకాణాలు ఖాళీగా ఉన్నాయి?

జవాబు: ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచి ఉండాలి. చింతలూరులో రేషన్ డీలర్‌ను భర్తీ చేయాల్సి ఉంది.

ప్రశ్న: రాయికల్ మండలానికి బతుకమ్మ చీరలు ఎన్ని మంజూరయ్యాయి?

జవాబు: రాయికల్ మండలంలోని 27 గ్రామాలకు 23 వేలు బతుకమ్మ చీరలు మంజూరయ్యాయి. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళలకు అందజేస్తాం.

ప్రశ్న: రేషన్ దుకాణాలపై పర్యవేక్షణ ఎలా సాగుతోంది?

జవాబు: రాయికల్ మండలంలోని రేషన్ దుకాణాల పర్యవేక్షణ కొనసాగుతుంది. ప్రతినెల రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వినియోగదారులకు సరుకులు పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీస్తున్నాం.

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్ ఇండియన్ పాలిటీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
   1) 1948 2) 1953
   3) 1955 4) 1956
2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
   ఎ) సమన్యాయ పాలన
   బి) ఏక పౌరసత్వం
   సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
   డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
   1) ఎ, బి 2) ఎ, బి, సి
   3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి
3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
   2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
   3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
   4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984
4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
   1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
   2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
   3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
   4) అత్యవసర అధికారాల వల్ల
5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
   1) ఆదేశిక సూత్రాలు
   2) సంక్షేమ సూత్రాలు
   3) ప్రాథమిక హక్కులు
   4) పౌరహక్కులు
6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
   1) సుప్రీంకోర్టు
   2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
   4) గ్రామసభ
7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
   1) లోక్‌సభను రద్దు చేయడం
   2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
   3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
   4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం
8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
   1) 142 2) 144
   3) 146 4) 147
9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
   1) షెడ్యూళ్లలో అంతర్భాగం
   2) భాగాల్లో అంతర్భాగం
   3) ఆర్టికళ్లలో అంతర్భాగం
   4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం
10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
    1) 1866 2) 1871
    3) 1884 4) 1862
11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్ఠంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
    1) ఒక నెల 2) మూడు నెలలు
    3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు
12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
    1) రాజ్యాంగబద్ధమైనవి
    2) సలహా సంఘాలు
    3) కార్య నిర్వాహక సంస్థలు
    4) శాసనపర సంస్థలు
13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
    1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
    3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
    4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో
14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
    1) రవీంద్ర వర్మ
    2) వి.టి. కృష్ణమాచారి
    3) ఎస్.ఎన్. ముఖర్జీ
    4) వరదాచారి అయ్యర్
15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
    1) అటార్నీ జనరల్
    2) యూపీఎస్సీ చైర్మన్
    3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
    4) ప్రధాన ఎన్నికల కమిషనర్
16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
    1) రెవెన్యూ 2) ఫైనాన్స్
    3) ప్రణాళిక శాఖ
    4) సాధారణ పరిపాలన శాఖ
17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
    1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
    2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
    3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
    4) పైవన్నీ
18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
    1) అటల్ బిహారీ వాజ్‌పేయి
    2) మన్మోహన్ సింగ్
    3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ
19. కింది వారిలో **1966**లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
    1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
    2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
    3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
    4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్
20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
    1) 1977 2) 1971
    3) 1989 4) 1991
21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
    1) రాంచీ 2) బిలాస్‌పూర్
    3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్
22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
    1) పుదుచ్చేరి 2) సిక్కిం
    3) గోవా 4) జమ్ము-కశ్మీర్
23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
    1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
    2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
    3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
    4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే
24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
    1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
    3) నార్వే 4) ఫ్రాన్స్
25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
    1) 1987, 2007 2) 1987, 2014
    3) 1997, 2014 4) 1997, 2007
26. **1946**లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
    1) రాజాజీ ఫార్ములా
    2) వేవెల్ ప్లాన్
    3) కేబినెట్ మిషన్ ప్లాన్
    4) మౌంట్ బాటెన్ ప్లాన్
27. **"Constitution Government in India"** గ్రంథ రచయిత ఎవరు?
    1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
    3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ
28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
    1) 307 2) 309
    3) 314 4) 317
29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
    1) 1, 2 2) 1, 3
    3) 1, 4 4) 1
30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న **22** భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
    1) ఇంగ్లిష్, రాజస్థానీ
    2) కశ్మీరీ, ఉర్దూ
    3) సంస్కృతం, కొంకణి
    4) డోగ్రీ, సంతాలీ
31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
    1) 12 2) 13
    3) 14 4) 15
32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
    ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
    సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
    1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
    3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి
33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
    1) 1974, 1996 2) 1976, 1996
    3) 1974, 1998 4) 1976, 1998
34. ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
    1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
    2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
    3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
    4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15
35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
    1) పబ్లిక్ బిల్లులు
    2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
    4) పైవన్నీ
36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
    1) జి.ఎం.సి. బాలయోగి
    2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
    4) మనోహర్ జోషీ
37. ఆర్టికల్ **360** ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
    1) ఏడాది 2) రెండేళ్లు
    3) మూడేళ్లు 4) అనిశ్చితం
38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
    1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
    3) అటల్ బిహారీ వాజ్‌పేయి
    4) చంద్రశేఖర్
39. **"A Foreign Policy of India"** పుస్తక రచయిత ఎవరు?
    1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
    3) జవహర్ లాల్ నెహ్రూ
    4) దేవెగౌడ
40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
    1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
    2) మైనారిటీలు అధికారం చేపట్టడం
    3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
    4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు
41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
    ఎ) లోక్‌సభ స్పీకర్
    బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
    సి) ఉపరాష్ట్రపతి
    డి) ఉప ప్రధానమంత్రి
    1) బి, డి 2) ఎ, బి
    3) ఎ, డి 4) డి
42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
    1) 1994 2) 2004
    3) 2008 4) 2010
43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
    1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
    3) సుమిత్రా మహాజన్
    4) సుష్మా స్వరాజ్
44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
    1) 134 2) 136
    3) 137 4) 138
45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
    1) చంపకం దొరై రాజన్ కేసు
    2) ఎ.కె. గోపాలన్ కేసు
    3) బెలా బెనర్జీ కేసు
    4) శంకరీ ప్రసాద్ కేసు
46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
    1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
    3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్
47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
    1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
    3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం
48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
    1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
    3) సి.జి. సోమయ్య
    4) ఎం.పి. శర్మ
49. స్థానిక సంస్థల్లో మహిళలకు **50%** రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
    1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
    3) కేరళ 4) బిహార్
50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
    1) 2010 2) 2011
    3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3

Who is the new Chief Justice of India?



N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico



BANK
POs, Clerks
Special
Also useful for
Groups
& Other Exams

17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

మాస్టర్ ప్లాన్ తారుమారు!

- కోరుట్ల శివారుల్లో ఎన్‌హెచ్ వెడల్పు తగ్గింపు

కోరుట్ల: రోడ్ల వెడల్పు చేసి పట్టణాలను మరింత సుందరంగా తీర్చిదిద్దాలన్న మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తలంపునకు విరుద్ధంగా కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ తమ పరిధిలోని జాతీయ రహదారి కుదించేందుకు రంగంచేసింది. ఫలితంగా గతంలో రూపుదిద్దుకున్న మాస్టర్ ప్లాన్ మళ్లీ తారుమారు కానుంది. ఇప్పటికే మున్సిపల్ పరిధిలో జాతీయ రహదారి వెడల్పు తక్కువగా ఉండటంతో వాహనాల రద్దీ ఫలితంగా ప్రమాదాలు పెరుగుతున్నాయి. జనం అవస్థలు విస్మరించి ఉన్న రోడ్డును కుదించడం 'ఎవరికికోసం..?' అన్న అంశం అంతుచిక్కడం లేదు.

మూడు చోట్ల కుదింపు..

జాతీయ రహదారి–63 కోరుట్ల పట్టణం నుంచి సుమారు 5కిలోమీటర్ల మేర వెళుతుంది. 2010లో అప్పటి మున్సిపల్ కౌన్సిల్ వెటర్నరీ కాలేజీ నుంచి అగ్రికల్చర్ మార్కెట్ వరకు ఉన్న జాతీయ రహదారి వెడల్పు 200 ఫీట్లుగా.. పట్టణానికి మరో చివరన తాతమ్మ గుడి నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు 200 ఫీట్ల వెడల్పు ఉండాలని మాస్టర్‌ప్లాన్‌లో తీర్మానించింది. ఈ ప్రకారం ఇప్పటికే జాతీయ రహదారి వెంట రోడ్డు మధ్య నుంచి ఇరువైపులా వంద ఫీట్లు వదిలి నిర్మాణాలు జరిగాయి. ఇంత రోడ్డు వదిలిపెట్టినప్పటికీ తరచూ వాహనాల రద్దీ ఫలితంగా జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రెండు రోడ్లతోపాటు గతంతో మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందిన మెట్‌పల్లి వైపు ఉన్న ఓ రైస్‌మిల్ పక్కన ఉన్న రోడ్డును 80 ఫీట్లు నుంచి 60 ఫీట్లకు కుదించడానికి ప్రతిపాదించారు. ఇలా మూడు చోట్ల రోడ్ల కుదింపును కొంతమంది కౌన్సిలర్లు కోరుతున్నట్లు మున్సిపల్ కౌన్సిల్ ఎజెండాలో పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరగనున్న క్రమంలో జాతీయ రహదారి కుదింపు అంశం చర్చనీయంగా మారింది. ఈ కుదింపు వెనక ఓ కీలక నేత ఒత్తిళ్లు ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది.



కుదించనున్న జాతీయ రహదారి ఇదే

కాసుల బేరాలు..?

పట్టణ శివారులో ఇరువైపులా ఇదివరకు 200 ఫీట్లు ఉన్న జాతీయ రహదారిని 100 ఫీట్లకు కుదిస్తే రోడ్డు చిన్నగా మారి ప్రజలకు అవస్థలు కలిగే మాట ఎలా ఉన్నా..! ఆ పరిసరాల్లో స్థలాలు ఉన్నవారికి పెద్ద మొత్తంలో ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పటికే జాతీయ రహదారి మధ్య నుంచి ఇరువైపులా వంద ఫీట్లు వదలి స్థలం వదిలి నిర్మాణాలు చేసుకున్న వారికి ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్ మార్పు ప్రతిపాదనతో అదనంగా స్థలాలు కలిసి వచ్చే అవకాశం ఉంది. కీలకనేత ఒత్తిళ్ల సాకుతో జాతీయ రహదారి కుదింపునకు సిద్ధపడ్డ కొంత మంది మున్సిపల్ నేతలు ఆయా చోట్ల ప్రయోజనం చేకూరే స్థలాల వారికి ఎరవేసి కాసుల బేరాలకు తెరలేపినట్లు ప్రచారం జరుగుతోంది. కౌన్సిల్ ఆమోదం పొందిన తరువాత ఈ మూడు రోడ్ల విషయంలో మాస్టర్‌ప్లాన్ మార్పును కోరుతూ ప్రభుత్వ అనుమతికి పంపనున్నట్లు సమాచారం.

కౌన్సిలర్లు అడిగినమేరకే

కోరుట్ల శివారులో ఇరువైపులా ఉన్న జాతీయ రహదారిని రెండుచోట్లా కుదించాలని కొంత మంది కౌన్సిలర్లు వినతిపత్రం ఇచ్చిన మేరకు ఎజెండాలో అంశాన్ని చేర్చాం. ఈ విషయంలో మంచిచెడులను కౌన్సిల్ చర్చించి నిర్ణయం తీసుకుంటుంది. కౌన్సిల్ నిర్ణయాన్ని ప్రభుత్వానికి పంపిస్తాం. ఇందులో ఎలాంటి ఒత్తిళ్లు..అవకతవకలకు తావులేదు.

– వాణిరెడ్డి, మున్సిపల్ కమిషనర్

కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్ష పదవికి 'వాకిటి' రాజీనామా



సత్యంరెడ్డి

మల్లాపూర్(కోరుట్ల): బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్ష పదవికి వాకిటి సత్యంరెడ్డి మంగళవారం రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు భాజోజి భాస్కర్‌కు సమర్పించినట్లు మల్లాపూర్ మండలం ముత్యంపేటలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా సత్యంరెడ్డి మాట్లాడుతూ.. మోర్చా జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి తనకు అండగా నిలిచిన జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌తో సహా సినీయర్ నాయకులు, రైతులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేశానని, సామాన్యకార్యకర్తగా పార్టీకి అందుబాటులో ఉండి బలోపేతానికి అహోర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

ఘనంగా తెలుగు భాష దినోత్సవం

జగిత్యాలటౌన్: తెలుగు భాష దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక నేతాజీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. మొదటి ఆధునిక భాష శాస్త్రవేత్త, ఆధునిక సాహిత్య విమర్శకుడు వెంకటరామమూర్తి పంతులు జయంతిని ప్రభుత్వం తెలుగుభాష దినోత్సవంగా ప్రకటించిందని పేర్కొన్నారు. 2013లో అప్పటి ప్రభుత్వం 1నుంచి 10వ తరగతి వరకు అన్ని పాఠశాలల్లో తెలుగు తప్పనిసరిగా బోధించాలని, తెలుగు భాషతోనే అధికారులు ఉత్తరాలు పంపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండ లక్ష్మణ్, విజయ్, భాస్కర్, నాగరాజు, శ్రీమంజరి, రాజేశ్ పాల్గొన్నారు.

వినాయక మండపం ధ్వంసం

- సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ

జగిత్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కొందరు స్వల్పంగా ధ్వంసం చేశారు. మండపంలోని చిన్న విగ్రహంతోపాటు సౌండ్‌బాక్స్‌లు, సైడ్‌వాల్స్‌ను చిందరవందర చేశారు. దీనికి చిలుకవాడకు చెందిన సల్లు, మనోజ్ కారణమని, ఇద్దరూ కలిసి మద్యం సేవించి వచ్చి ఈ ఘాతుకానికి పాల్పడ్డారని నిర్వాహకులు దీపక్, రాజు తెలిపారు. ద్విచక్రవాహనంపై వచ్చి.. తమను బెదిరించారని, ఎవరి అనుమతితో విగ్రహం ఏర్పాటు చేశారని దాడి చేశారని పేర్కొన్నారు. బాధితుల సమాచారంతో డీఎస్పీ కరుణాకర్, మల్యాల సీఐ కృపాకర్ సంఘటన స్థలానికి చేరుకుని సంఘటనపై ఆరా తీశారు. నిందితులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



దుండగులు ధ్వంసం చేసిన సౌండ్‌బాక్స్, సైడ్‌వాల్స్

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- డెప్యూటీ డీఎంహెచ్‌వో జైపాల్‌రెడ్డి
- అమీన్‌పురలో వైద్య శిబిరం

జగిత్యాల: ప్రజలు ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేకుంటే డెంగీ విషజ్వరాలు సోకే అవకాశం ఉందని డెప్యూటీ డీఎంహెచ్‌వో జైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం అమీన్‌పురలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల ప్రాంతానికి చెందిన వ్యక్తికి డెంగీ వచ్చినట్లు గుర్తించామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనారోగ్యంగా ఉంటే వెంటనే ఆస్పత్రుల్లో చూపించుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో 10 మొబైల్ టీంలను ఏర్పాటు చేసి 25 మంది రక్తనమూనాలు సేకరించినట్లు తెలిపారు. 285 ఇళ్లను పరిశీలించామని, జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించామన్నారు.

ప్రతి చిన్నారికి ఎంఆర్ టీకా వేయించాలి

ప్రతి చిన్నారికి ఎంఆర్ టీకా వేయించాలని, టీకాతో ఎలాంటి ప్రమాదమూ లేదని జైపాల్ రెడ్డి అన్నారు. ఖాజీపుర హైస్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న ఈ టీకాను ప్రతి చిన్నారికి వేసేలా తల్లిదండ్రులు సైతం బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కొందరు ఈ టీకా ఇబ్బందుల గురించి అడిగారు. ప్రమాదం లేదని, పిల్లలకు ఖచ్చితంగా టీకా వేయించాలని డాక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఇమ్యునైజేషన్ అధికారి సమియోద్దీన్, డాక్టర్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.



చిన్నారులకు చికిత్స చేస్తున్న డాక్టర్ జైపాల్‌రెడ్డి

ప్రియుడి ఇంటి ఎదుట ఆందోళన

- న్యాయం చేయాలని వేడుకోలు



ఆందోళన చేస్తున్న బాధితురాలు రాజమణి

రాయికల్(జగిత్యాల): తానంటే ఇష్టమన్నాడు.. పెళ్లయినా ఫర్వాలేదు మళ్లీ పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. తీరా భర్తకు విడాకులు ఇచ్చాక మరో అమ్మాయిని పెళ్లి చేసుకుని కాదు పొమ్మన్నాడు. దీంతో బాధితురాలు న్యాయం చేయాలని ప్రియుడి ఇంటిఎదుట ఆందోళనకు దిగింది. ఈ సంఘటన రాయికల్ మండలకేంద్రంలో చోటుచేసుకుంది. బాధితురాలి కథనం ప్రకారం.. మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన బైర రాజమణికి మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన రవితో ఆరేళ్ల క్రితం వివాహమైంది. అప్పటికే వరుసకు బావ, రాయికల్ మండలకేంద్రానికి చెందిన ఇంద్రాల అరవింద్‌తో పరిచయం ఉండడంతో కొన్నాళ్లు ప్రేమకార్యకలాపాలు కొనసాగించారు. భర్తకు విడాకులిస్తే పెళ్లి చేసుకుంటానని రాజమణిని అరవింద్ నమ్మించాడు. దీంతో రాజమణి తన భర్తకు నాలుగేళ్లక్రితం విడాకులిచ్చింది. అప్పటి నుంచి రాజమణి రాయికల్‌లోనే ఉంటోంది. అరవింద్ ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లి ఇటీవలే తిరిగి వచ్చాడు. రాజమణికి తెలియకుండా రెండురోజుల క్రితం మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న రాజమణి అరవింద్ ఇంటి ఎదుట మంగళవారం ఆందోళనకు దిగింది. తనకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించినా పట్టించుకోవడం లేదని బోరున విలపించింది. ఈ విషయమై రాయికల్ ఎస్సై శివకృష్ణను సంప్రదించగా.. తమకు ఎలాంటి ఫిర్యాదూ అందలేదని, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే విచారణ చేపడతామని పేర్కొన్నారు.

టీపీయూఎస్ ప్రధాన కార్యదర్శిగా గుండా రమేశ్



గుండా రమేష్

బీర్‌పూర్(జగిత్యాల): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా బీర్‌పూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గుండ రమేష్‌ను నియమించినట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి దేవయ్య తెలిపారు. రమేశ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు అయిల్నేని నరేందర్‌రావు, జిల్లా ప్రధాకార్యదర్శి వొడ్నాల రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె పూర్ణచందర్, బీర్‌పూర్, సారంగాపూర్ మండలాల అధ్యక్షుడు జువ్వాడి రాజేశ్వర్‌రావు, మాదాసు ప్రదీప్‌కుమార్, జగన్మోహన్, నాగరాజు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

కథలాపూర్(వేములవాడ): కథలాపూర్ మండలం గంభీర్‌పూర్ గ్రామానికి చెందిన యువతి(21) అదృశ్యం కావడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. యువతి రెండురోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వాకాబు చేశారు. ఆచూకీ లభించకపోవడంతో యువతి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆరీఫ్ ఆలీఖాన్ పేర్కొన్నారు.

బీసీ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

జగిత్యాలటౌన్: బీసీ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2014–15, 2015–16 సంవత్సరాలకుగాను ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇప్పటి వరకూ రుణాలు అందలేదని, కార్యాలయాలచుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారని, ప్రభుత్వ గుర్తింపు పొందిన సొసైటీలకు నిధులు మంజూరు కాలేదని, ప్రభుత్వం నిధులు మంజూరు చేసి బీసీ కుల సంఘాలు, యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కృష్ణమూర్తి, మచ్చ ప్రదీప్, గుండేటి సంజీవ్, మెరుగు సత్యం, ద్యావనపల్లి జ్ఞానేశ్వర్, జున్ను రాజేందర్, రాగిల్ల సత్యనారాయణ, అరుణ్‌కుమార్, భరత్ పాల్గొన్నారు.





కళాకారుల ప్రదర్శనలు

అలరించిన జానపద జాతర

జగిత్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్స్‌లో మంగళవారం అంతర్జాతీయ జానపద దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన నృత్యగానం, ఒగ్గు కళాకారులు చేసిన ప్రదర్శన, డోలు నృత్యాలు, మహిళల కోలాటం ఆకట్టుకున్నాయి. డీఆర్వో శ్యామ్‌ప్రకాశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహిస్తోందని తెలిపారు. కళలు, సాహిత్యం, కవులు, కళాకారులను భావితరాలకు అందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కన్వీనర్ రా గుల పర్శురాం, కళాశ్రీ గుండేటి రాజు, ఎలిగేటి రాజేందర్, రేగొండ నరేశ్, కౌన్సిలర్లు గాజుల రాజేందర్, దేవేందర్, గాయకులు మల్లిక్‌తేజ, మహిపాల్, గడ్డం రమేశ్ పాల్గొన్నారు.

లక్ష గరిక పూజ



ధర్మపురి: నవరాత్రోత్సవాల్లో భాగంగా ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఎదుట ఆర్యవైశ్య సంఘంవారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. మంగళవారం లక్ష గరిక పోచలతో పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

గణపతికి సహస్ర దీపోత్సవం



కోరుట్ల: కోరుట్ల పట్టణంలో వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతికి సహస్ర దీపోత్సవం నిర్వహించారు. మహిళలు, వెలమ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

త్రిదండి రామానుజ జీయర్‌స్వామి



మెట్‌పల్లి(కోరుట్ల): ఆధ్యాత్మికత మార్గంలో నడవడంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు నివాసంలో మంగళవారం వికాసతరంగణి ఆధ్వర్యంలో దేవనాథ రామనుజ జీయర్‌స్వామి తిరునక్షత్ర మహోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ప్రవచనాలు చేశారు. స్వార్థం, కుల,మతవివక్ష పెరిగిపోవడంతో సమాజం ప్రమాదంలో ఉందన్నారు. ఆధ్యాత్మికతను పెంపొందించుకుంటే మంచి సమాజం ఏర్పడుతుందని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి పాల్గొన్నారు.

దీక్షకు మద్దతు

జగిత్యాలటౌన్: జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల ఏర్పాటుచేయాలని వైద్యుడు సిరికొండ రవిశంకర్ చేపట్టిన దీక్షకు బీసీ సంఘాలు మద్దతు తెలిపారు. టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూదశలవారీగా అన్ని జిల్లాల్లో వైద్య విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని గ్రామపంచాయతీలు, కుల సంఘాలు తీర్మానించి రాష్ట్రప్రభుత్వానికి నివేదికలు పంపించాలని అన్నారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గాజుల నాగరాజు, నాయకులు కొండ లక్ష్మణ్, కిషన్ రెడ్డి,గంగాధర్,రవీందర్ పాల్గొన్నారు.

సీపీఎస్‌కు మద్దతు

సెప్టెంబర్ 1న తలపెట్టిన ఉపాధ్యాయ, ఉద్యోగుల సెలవు ఉద్యమానికి టీఎస్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లాశాఖ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా నూతన పింఛన్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరింది.పేటా సంఘం జిల్లా అధ్యక్షుడు పడాల విశ్వప్రసాద్, కార్యదర్శి సుంచు అశోక్, రాష్ట్ర బాధ్యులు కృష్ణప్రసాద్,చంద శ్రీనివాస్‌రావు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.



పెగడపల్లి మండలం బతికపల్లి బస్టాండ్ మూల మలుపు వద్ద కూలిన మురికి కాల్వ ప్రమాదకరంగా మారింది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346643

అధ్వానంగా కాలువలు

- పేరుకుపోయిన పూడిక
- కాలువల్లో అడవిని తలపిస్తున్న పిచ్చిమొక్కలు
- మరమ్మతు చేపట్టని అధికారులు
- సాగునీరందక ఇబ్బందుల్లో రైతులు

గొల్లపల్లి: రైతులు సాగు బడికి సిద్ధమైనా...నీటిని అందించాల్సిన కాలువలు వృథాగా దర్శన మిస్తున్నాయి. వరుణుడు కరుణించి ఎస్సారెస్పీ నిం డినా దాని కింద ఆయకట్టు ఉన్న రైతులకు నీరందని పరిస్థితి నెలకొంది. కాలువల్లో పూడిక పేరుకుపోయి, పిచ్చిమొక్కలు పెరిగి చివరి ఆయకట్టుకు నీరందడం లేదు. మరమ్మతు చేయడంలో అధికారులు అటువైపు చూడకపోవడం గమనార్హం. అడపదడప కురుస్తున్న వర్షాలకు చెరువుల్లోకి కొద్దికొద్దిగా నీరు చేరుతుంది. రైతులు ఖరీఫ్ సాగుపై ఆశలు పెట్టుకుని ఇప్పటకే చెరువులు, ఎస్సారెస్పీ కాలువల కింద పంటలు వేసుకున్నారు. ఎస్సారెస్పీ కాలువలు శిథిలమై, కాలువల్లో షిల్టు, పిచ్చి మొక్కలతో నిండి ఉండడంతో సాగునీరు అందే వీలు లేక రైతులు ఆవేదన చెందుతున్నారు.



చిల్వాకోడూర్ 7ఎల్ ఉపకాలువలో పెరిగిన పిచ్చిమొక్కలు

పేరుకుపోయిన పూడిక

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి మండలంలో డీ–64,డీ 53, డీ8ఎ ప్రధాన కాల్వలు ఉన్నాయి. 1 నుంచి 14 ఎల్ వరకు, 1 నుంచి 10ఆర్ అనే నెంబర్లతో ఉప కాలువలు ఉన్నాయి. వీటి కింద మండలంలో 10,798 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రధాన కాలువల నుంచి ఉపకాలువలకు నీరందుతుండగా ఉపకాల్వల నిర్వహణ లోపంతో శిథిలావస్థలో ఉన్నాయి. దీనికితోడు కాలువల్లో పూడిక పేరుకుపోయింది. కాలువల పొడవున పిచ్చిమొక్కలు మొలచి అడవిని తలపిస్తున్నాయి. దీంతో చివరి ఆయకట్టుకు నీరందక కొన్నేళ్లుగా రైతులు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. మండలంలోని శ్రీరాములపల్లి, రాఘవపట్నం, బీబీరాజ్‌పల్లి, ప్రధాన కాలువల గుండా ఉపకాలువలకు సాగు నీరందుతుంది. ఉపకాలువల్లో పూడిక తొలగించక పోవడంతో ఆయా చోట్ల కాలువలకు గండిపడి సాగు చేసిన పంటను రైతులు నష్టపోవాల్సి వస్తోంది. చివరి ఆయకట్టుకు నీరందక పంటలు ఎండిపోయిన సందర్భాలున్నాయి. గత ఏడాది ఉపాధిహామీ పథకంలో రంగదామునిపల్లి రిజర్వాయర్ కింద 7ఎల్ కాలువ చిల్వాకోడూర్ పరిధిలో ఎండాకాలంలో పూడిక తీసినా ఫలితం లేకుండాపోయింది. ఈ ఏడాది ఎప్పటిలాగే పిచ్చిమొక్కలతో నిండిపోయింది. నీరు సక్రమంగా అందించేందుకు కాలువలు మరమ్మతు చేయాలని రైతులు కోరుతున్నారు.

మరమ్మతు చేపట్టాలి

చిల్వాకోడూర్ పరిధిలోని 7ఎల్ కాలువ ద్వారా మా పంటలకు నీరు రావాల్సి ఉంది. కానీ కాలువల్లో పేరుకుపోయిన మట్టి షిల్టుతో నాలుగేళ్లగా నా పంటలకు సాగు నీరందుతలేదు. దీనికి తోడు చివరి ఆయకట్టు కావడంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నా. ప్రధాన కాల్వల వద్ద రాత్రి పూట మేల్కోవలసి వస్తోంది. కొందరు అక్రమంగా తూములు ఏర్పాటు చేసుకుంటున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

-సామల జనార్దన్, భీంరాజ్‌పల్లి

న్యూస్ బాక్స్

పాత పింఛన్ విధానం అమలు చేయాలి

పెగడపల్లి: ఉద్యోగులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక ఉద్యోగులు మంగళవారం ఎంపీడీవో దివ్యదర్శన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. సీసీఎస్ రద్దు కోసం సెప్టెంబర్1న, ఖిలాఫత్ దివస్ పురస్కరించుకుని సామూహిక సెలవు పెడుతున్నట్లు ఆయనకు నోటీస్ ఇచ్చారు. వారు మాట్లాడుతూ సీపీఎస్ పింఛన్ విధానం అమలు చేసినట్లయితే తమ కుటుంబాలు వీధినపడే అవకాశాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఎస్సీపీసీఈఏ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, ఎండీ రఫీ, పంచాయతీ కార్యదర్శులు ఉమర్‌షరీఫ్, గంగాసింగ్, ఏవీ రామకృష్ణరాజు, గంగాధర్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీవో

ధర్మపురి : ధర్మపురి తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆర్డీవో వెంకటేశ్వర్లు సందర్శించారు. కమలాపూర్‌లోని బోల్‌చెరువు (బందం) చెరువు పనులను పరిశీలించడానికి తహసీల్దార్ నవీన్‌కుమార్‌తో కలిసి వెళ్లారు. అనివార్య కారణాలతో మధ్యలో నుంచి తిరిగి వచ్చారు. ఆర్డీవో వెంట రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న జేసీబీ, ట్రాక్టర్లు సీజ్

వెల్గటూరు: మండలకేంద్రం వెల్గటూరు శివారులో నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న జేసీబీ, రెండు ట్రాక్టర్లను తహసీల్దార్ రాజేశ్ మంగళవారం పట్టుకుని సీజ్ చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న వాహనాలను పట్టుకుని తహసీల్దార్ రెవన్యూ కార్యాలయానికి తరలించారు.

సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి

గొల్లపల్లి: సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కట్ట మహేష్ డిమాండ్ చేస్తు తహసీల్దార్ సుమాచౌదరికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సత్యం, బరిగెల భూమయ్య, పాదం మహేష్, తౌట్ రెడ్డి, బుర్ర తిరుపతి గాజుల శ్రీధర్, కొక్కుల లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో 3కేరన్

పెగడపల్లి: జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించి పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం 3కే రన్ నిర్వహించారు. ఎస్సై వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కరుణాకర్‌రావు పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. విజేతలుగా నిలిచిన వారికి ఎస్సై వెంకట్‌రెడ్డి నగదు బహుమతి, మెమొంటోలు ప్రదానం చేశారు. పోతుగంటి శివతేజ(ప్రథమ), మంద గణేశ్(ద్వితీయ), ఈర్తి కార్తిక్(తృతీయ) బహుమతులు అందుకున్నారు. మండలంలో వాలీబాల్‌లో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న గంద్ర ఆమని, కుందేళ్ల అర్పిత, బొమ్మెన శరీష, ఏడుమ్యాకల ప్రత్యూషా, చిందం ఐశ్వర్య, చిందం వనిత, పాదం కార్తిక్, గొల్లపల్లి సతీష్‌లను సన్మానించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్, వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.



పెగడపల్లిలో 3కే రన్ ప్రారంభిస్తున్న ఎస్సై

లోకల్ వాయిస్

అంగన్‌వాడీ భవనం పూర్తి చేయాలి

పెగపడల్లి: దోమలకుంటలో నిర్మించ తలపెట్టిన అంగన్‌వాడీ కేంద్రం అసంపూర్తిగా ఉంది. రూ.1.50 లక్షలు వెచ్చించి వృథాగా వదిలేశారు. అంగన్‌వాడీ పిల్లలకు సొంత భవనం లేక అవస్థలు పడుతున్నారు. నిలిచిపోయిన భవనాన్ని పూర్తి చేసేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అధికారులు పట్టించుకోని భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి.



- బూసారపు శ్రీనివాస్ దోమలకుంట

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంఆర్ వ్యాక్సిన్

పెగడపల్లి: మండల కేంద్రంలోని రెండు, మూడు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వైద్యసిబ్బంది మిజిల్స్, రుబెల్లా వ్యాధుల నివారణకు వైద్యసిబ్బంది టీకాలు వేశారు. ప్రాణాంతకమైన తట్టు, రుబెల్లా వ్యాధుల నిర్మూలనకు ప్రభుత్వం ఒకే రకమైన టీకాను తయారు చేసిందని, ఈ టీకాతో ఎలాంటి ప్రాణ భయం లేదన్నారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పకుండా ఈ టీకా వేయించాలని వైద్యసిబ్బంది సూచించారు. ఏఎన్ఎం జయశీల, అంగన్‌వాడీ టీచర్లు రమ, శ్రీదేవి, ఆశవర్కర్లు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పెగడపల్లిలో టీకాలు వేస్తున్న ఏఎన్ఎం

అంబేద్కర్ గ్రామశాఖ కార్యవర్గం

ధర్మపురి: తుమ్మెనాల గ్రామంలో మంగళవారం అంబేద్కర్‌నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేరుగు రత్నాకర్, ఉపాధ్యక్షుడు మామిడిపెల్లి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి శంకర్, సంయుక్త కార్యదర్శి తరాల చంద్రయ్య తదితరులు ఎన్నుకున్నారు.

వెండితెర



లై: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00
ఫిదా: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00
దర్శకుడు: నటరాజ్(జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00
నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00
జబ్‌హరీ..మెట్‌సెజల్:
దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30

ఆది దేవుడికి పూజలు

వెల్గటూరు: మండలకేంద్రంలోని ఆర్యవైశ్య గణపతికి మంగళవారం ఆర్యవైశ్య మహిళలు 21 ఆకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణనాథుడి శతనామాలు పఠిస్తూ ఆకులను భక్తితో సమర్పించి పూజలు చేశారు. కార్యక్రమంలో వెల్గటూరు ఆర్య వైశ్య పట్టణ అధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్, రేనిగుంట ప్రసాద్, గోలి వంశీ, పెద్ది సురేశ్, జైశెట్టి కాశీప్రసాద్, గుంత సంతోశ్, వి.ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

పెగడపల్లి: మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. గ్రామాల్లో ప్రతిష్టించిన గణనాథులు ఘనంగా పూజలందుకుంటున్నాయి. చిన్న, పెద్ద తేడాలేకండా భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకుంటున్నారు.


పెగడపల్లి: బతికపల్లి మార్కండేయ ఆలయంలో పూజలు

గొల్లపల్లి: గొల్లపల్లి మండలంలోని అన్నిగ్రామాల్లో విఘ్నేశ్వరుడుకి పూజలు ఘనంగా జరుగుతున్నాయి. గొల్లపల్లిలో ఈగల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద కుంకుమ పూజలు అన్నదానం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ కాంపెల్లి సత్తవ్వ, తహసీల్దార్ సుమాచౌదరి, ఎస్సై ఉపేంద్రచారి పాల్గొన్నారు.


వెల్గటూరులో ఆర్యవైశ్యగణపతికి ఆకుపూజలో మహిళలు


గొల్లపల్లి : పూజలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కటారి

Zone Guide

ఎస్సీ రుణాలకోసం ఇంటర్వ్యూలు



వెల్గటూరు:మండలంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ఈనెల30న రాజారాంపల్లి, గ్రామీణ బ్యాంక్‌లో, 11గంటలకు, 2 గంటలకు కుక్కలగూడూరు గ్రామీణ బ్యాంక్, 31న ధర్మారం ఆంధ్ర బ్యాంక్ పరిధిలోని గ్రామాల లబ్ధిదారుల ఎంపికకోసం ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో పురుషోత్తంరావు తెలిపారు.

జాగృతి నియోజకవర్గ అధ్యక్షుడిగా సిరంగి సంతోష్



వెల్గటూరు: ధర్మపురి నియోజకవర్గ జాగృతి అధ్యక్షుడిగా వెల్గటూరుకు చెందిన సిరింగి సంతోష్‌కుమార్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జగిత్యాల జిల్లా కన్వీనర్ అమర్ దీప్‌గౌడ్ ఆయనకు మంగళవారం నియామక పత్రం అందజేశారు.

పాఠశాల బస్సు ఢీకొని ఉపాధ్యాయుడికి గాయాలు

ధర్మపురి : ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు ఢీకొనడంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలయ్యాయి. బుగ్గారం మండలంలోని బీర్‌సాని పీఎస్ పాఠశాలకు చెందిన ఆవుల సంపత్ మంగళవారం పాఠశాలలో విధులు నిర్వర్తించి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న వెల్గటూర్ బ్రిలియంట్ పాఠశాల స్కూల్ బస్సు ఢీకొనడంతో ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని 108లో జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌కు తరలించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని వీసీవోల నిరసన

వెల్గటూరు: వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని మండంలోని సాక్షర భారత్ వీసీవోలంతా నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. మంగళవారం మండలపరిషత్ ,రెవెన్యూ కార్యాలయాల్లో డిమాండ్లతో కూడిన వినతి పత్రంను అందించారు. సాక్షర భారత్ వీసీవోలను ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని వారు ఆవేదన చెందారు. కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నిత్యం 12 గంటలు పనిచేస్తున్నామన్నారు. అయినా రూ.2 వేలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో పురుషోత్తంరావు, తహసీల్దార్ రాజేశ్‌లకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఈవోపీర్డీ రాజేశ్వరీ, ఎంసీవో సత్యం వీసీవోలు ఉన్నారు.

‘సుమన్‌వి చౌకబారు విమర్శలు’

పెగడపల్లి: తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌తో పదవులు అనుభవిస్తున్న టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌పై చౌకబారు విమర్శలు చేయడం మానుకోవాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హితవు పలికారు. మండలకేంద్రంలో మంగళవారం ఆ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోమవారం పెగడపల్లిలో జరిగిన సమావేశంలో మంత్రి హరీశ్‌రావు, చీఫ్‌విప్ ఈశ్వర్, ఎంపీ బాల్క సుమన్ కాంగ్రెస్‌పై చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. ధర్మారం మండలంలోని పత్తిపాక చెరువును పరిశీలించి రిజర్వాయర్ చేస్తానని రైతులకు వాగ్దానం చేసిన మంత్రి హరీశ్‌రావు ఎందుకు స్పందించడం లేదని రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై ఏ మాత్రం రాజకీయ అనుభవం లేని ఎంపీ సుమన్ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. హామీలను విస్మరించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇందులో ఏది నెరవేర్చారో చెప్పాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తిచూపుతుంటే అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు విష్ణు, నాయకులు మల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి, కృష్ణహరి, స్వామి, సంజీవ్, రాములుగౌడ్, వెంకట్‌రావు, కృష్ణ, భాస్కర్, గంగాధర్, రవినాయక్, రాజేశం, మల్లేశం పాల్గొన్నారు.


పెగడపల్లిలో మాట్లాడుతున్న లక్ష్మణ్‌కుమార్

గణపతి నిమజ్జనం



ధర్మపురి: నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం గణపతి నిమజ్జనాలను ఘనంగా నిర్వహించారు. ధర్మపురితోపాటు మండలంలోని తుమ్మెనాలలో ఐదు రోజులుగా పూజలు నిర్వహించారు. ధర్మపురిలోని లింబగిరి కాన్వెంట్ స్కూల్, పాత పోస్టాఫీస్ తదితర చోట్ల ఏర్పాటు చేసిన విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ‘గణపతి బొప్ప మోరియా’ అంటు గోదావరిలో నిమజ్జనాలు చేశారు.

విద్యార్థుల్లో అభ్యాసనాభివృద్ధి పెంపొందించాలి

వెల్గటూరు: విద్యార్థుల్లో అభ్యాసనాభివృద్ధిని పెంపొందించాలని జగిత్యాల జిల్లా సెక్టోరియల్ అధికారి ఎం.రాజేశం సూచించారు. మండలకేంద్రంలో జరుగుతున్న ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల సముదాయ సమావేశానికి మంగళవారం ఆయన పాల్గొని పరిశీలించారు. పది రోజుల నుంచి తెలుగు ఆంగ్లం, గణితములో విద్యార్థులు నేర్చుకున్న దానిని ఉపాధ్యాయులతో చర్చించారు. తెలుగులో సరళ అక్షరాలతో సరళ పదాలను త్వరగా నేర్చుకుంటారని తెలిపారు. ఆంగ్లంలో ఆల్ఫా, బీటా అక్షరాలతో చిన్నపదాలు రాయడం, చదవడం, గణితంలో కూడికలు, రాతతో కూడిన లెక్కలను పిల్లలు నేర్చుకుంటున్నారన్నారు. అనంతరం ఆయన కుమ్మరిపల్లి గ్రామంలోని కస్తూరిబా విద్యాలయాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు విద్యాబోధన జరుగుతున్న తీరును పరిశీలించారు. మెనూ అమలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదోతరగతి సెలబస్ ఎక్కడివరకు అయిందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.


వెల్గటూరు కేజీబీవీలో పిల్లలకు సూచనలు ఇస్తున్న అధికారి

ఇంటర్వ్యూ



రవీందర్
అంశం : హాస్టల్ సమస్యలు
బీసీ హాస్టల్ వార్డెన్, పెగడపల్లి



ప్రశ్న: హాస్టల్లో ఎంత మంది విద్యార్థులున్నారు?
జవాబు: వంద మంది విద్యార్థులకు 65 మంది ఉన్నారు.
ప్రశ్న: మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా?
జవాబు: ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం పెడుతున్నాం.
ప్రశ్న: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారా?
జవాబు: పక్షంరోజులకోమారు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నాం. అవసరమైన వారికి మందులు అందిస్తున్నాం.
ప్రశ్న: కాస్మోటిక్ బిల్లులు అందుతున్నాయా?
జవాబు: ఇటీవలే అందించాం. జూలై నెలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్నాయి. ఒక్కో విద్యార్థికి రూ.52 అందిస్తున్నాం
ప్రశ్న: అద్దె ఇంట్లో కొనసాగుతుండడంతో ఏమైనా ఇబ్బందులు ఏర్పడుతున్నాయా?
జవాబు: అద్దె ఇంట్లో వసతులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. విద్యార్థులు పడుకునేందుకు బెడ్లు లేవు. నేలపైన పడుకోవాల్సి వస్తోంది. బెడ్‌లు వచ్చే అవకాశం ఉంది.



కాల్వ శుభ్రం చేయండి



కోరుట్ల మండలం కల్లూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురికికాలువలు శుభ్రం చేయకపోవడంతో చెత్త పేరుకపోయి దుర్వాసన వస్తోంది. దీంతో దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాపిస్తున్నాయి. మురికి కాలువలు శుభ్రం చేయాలి.

-సురేశ్, కల్లూర్, కోరుట్ల మండలం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440061630, 9848499500

మూన్నాళ్ల ముచ్చట.!

గ్రామాల్లో ప్రధాన కూడళ్లలో కాంతులు విరజిమ్మేందుకుగాను ఏసీడీపీ నిధులతో సంవత్సరం క్రితం 14 గ్రామాల్లో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు. కాని సంవత్సరంలోపే ఈ హైమాస్ లైట్లు చెడిపోవడంతో గ్రామాల ప్రధాన కూడళ్లలో చీకట్లు అలుముకున్నాయి. హైమాస్ట్ లైట్లు అమర్చిన సదరు కంపెనీకి చెందిన వారు ఇప్పటికి ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో పట్టించుకున్న వారే కరువయ్యారు. కనీసం గ్రామ పంచాయితీ అధికారులైన పట్టించుకుని హైమాస్ట్ లైట్లకు మరమ్మతులు చేపట్టి వెలిగేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని 14 గ్రామాల్లో ఏసీడీపీ నిధులు రూ.18.90 లక్షలతో 14 గ్రామాల్లో సంవత్సరం క్రితం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు నియోజకవర్గ అభివృద్ధి నిధులతో హైమాస్ లైట్లను మంజూరు చేశారు. ఈ పనులను చేపట్టేందుకు హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస ఎలక్ట్రికల్ కంపెనీకి అప్పగించారు. వారు మండలంలోని ఇబ్రహీంపట్నం, బండలింగాపూర్, వర్షకొండ, కొమటి కొండాపూర్, ఎర్దండి, మూలరాంపూర్, యామాపూర్, గోధూర్, తిమ్మాపూర్, ఆమ్మక్కపేట, డబ్బా, మేడిపల్లి, సత్తక్కపల్లి గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసి ప్రారంభించారు.

మరమ్మతుచేయిస్తాం

గత సంవత్సరం ఏర్పాటు చేసిన 14 గ్రామాల్లో చెడిపోయిన హైమాస్ట్ లైట్లను మరమ్మతులు చేయిస్తాం. పెట్టిన హైమాస్ లైట్లకు గ్యారెంటీ ఉంది. **-ధనుంజయ్, ఏఈ, పంచాయితీరాజ్, ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నంలో వెలుగని హైమాస్ట్ లైట్లు

న్యూస్ బాక్స్

20వ వార్డులో స్వచ్ఛ భారత్

కోరుట్ల: పట్టణంలోని 20వ వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద మంగళవారం మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా 20వ వార్డులో పలు ఇళ్లను సందర్శించారు. దోమల వ్యాప్తి నివారణ కోసం ఇళ్లలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. అనంతరం మురికికాల్వల్లో ఫినాయిల్ వేయించి శుభ్రం చేయించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజయ్య, సిబ్బంది ఉన్నారు.

వేతనాలు పెంచాలి

కోరుట్లరూరల్: సాక్షర భారత్ మండల, గ్రామ కో–ఆర్డినేటర్ల వేతనాలు పెంచాలని మండల, గ్రామ కో–ఆర్డినేటర్‌లు మంగళవారం ఎంపీడీవో సంతోష్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కో–ఆర్డినేటర్ ప్రసాద్ విసివోలు స్వప్న, వరలక్ష్మి, సుజాత, అన్నపూర్ణ, వనిత, గంగలక్ష్మి, రజిత పాల్గొన్నారు.

విద్రోహదినాన్ని విజయవంతం చేయాలి

ఇబ్రహింపట్నం: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పెన్షన్ విద్రోహ దినం వాల్‌పోస్టర్లను ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి జిల్లా నాయకులు ఆవిష్కరించారు. నాయకులు విజయ్, రమేష్, వేణు, రాజేందర్, సుధాకర్, విజయ్‌భాస్కర్, ప్రణీత్, రాజ్‌కుమార్, సుజాత, సరిత, వాణి, గంగమణి, శ్రీదేవి, జల పాల్గొన్నారు.

కథలాపూర్: సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటించాలని ఉపాధ్యాయులు, ఉద్యోగులు కథలాపూర్ మండలం అంబారిపేటలో మంగళవారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు అడ్డగట్ల శ్రీనివాస్, నల్ల ప్రభాకర్, అరిసె సుధాకర్, వేముల శ్రీనివాస్, విజయ్, కృష్ణారావు, రమేశ్, రమణారెడ్డి పాల్గొన్నారు.

కథలాపూర్ ఎంపీడీవోగా గీత

కథలాపూర్: కథలాపూర్ ఎంపీడీవోగా మచ్చ గీత మంగళవారం విధుల్లో చేరారు. రాయికల్ ఎంపీడీవోగా పనిచేసిన గీత ఇక్కడకు బదిలీపై వచ్చారు.

ఘనంగా క్రీడాదినోత్సవం



కోరుట్లటౌన్: పీఈటీలకు లయన్స్‌క్లబ్ సన్మానం



మెట్‌పల్లి: పీఈటీలను సత్కరిస్తున్న సభ్యులు

కోరుట్లటౌన్:జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని బాలుర పాఠశాలలో మంగళవారం పీఈటీలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తూం చక్రధర్, లయన్స్‌క్లబ్ అధ్యక్ష,కార్యదర్శి ఉషాకిరణ్, ధనుంజయ్, భూంరెడ్డి పీఈటీలు, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైన దృష్టి పెట్టాలని పలువురు పేర్కొన్నారు. క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మినీ స్టేడియంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయమ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్‌తో పాటు ముద్దం ప్రసాద్, ఇల్లెందుల శ్రీనివాస్, పోలీస్ శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని వేంపేట గ్రామంలోని మార్గదర్శి కాన్వెంట్‌లో జాతీయ క్రీడాకారుడు ఏలేటి ముత్తయ్యరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు పలు క్రీడా పోటీలు నిర్వహించారు.

సబ్సిడీ రుణాలకు ముగిసిన ఇంటర్వ్యూలు

మల్లాపూర్: 2017–18 ఆర్థిక సంవత్సరానికై ఎస్సీ కార్పొరేషన్‌లో స్వయం ఉపాధి పథకాల కింద సబ్సిడీ రుణాలకు దరఖాస్తుదారులకు నిర్వహించిన ఇంటర్వ్యూకు 88మంది హజరైనట్లు ఎంపీడీవో స్వరూప తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూల్లో బ్యాంక్ అధికారులతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈవో పీఆర్డీ శ్రీధర్, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ దేవయ్య, మొగిలిపేట, వేంపేట సిండికేట్ బ్యాంక్ మేనేజర్లు భానుతేజ, ముద్దం సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

కథలాపూర్‌లో 120మంది హాజరు

కథలాపూర్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. దరఖాస్తుదారులు 120 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మచ్చ గీత, సూపరింటెండెంట్ కట్కం ప్రభు, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి



గంభీర్‌పూర్– బొమ్మెన గ్రామాల మధ్య తారు రోడ్డు ఉంది. కోరుట్ల నుంచి బొమ్మెన గ్రామం మీదుగా గంభీర్‌పూర్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి. ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుంది. దూరభారం తగ్గుతుంది.

-పోతు శేఖర్, గంభీర్‌పూర్, కథలాపూర్ మండలం

ఈ సీజన్ నుంచే పెట్టుబడి డబ్బులు ఇవ్వాలి



వర్షాలు సరిగా కురియడంలేదు. పంటలు ఎదగడం కష్టమే. ప్రభుత్వం సాగుకు పెట్టుబడి డబ్బులు వచ్చే ఏడాది నుంచి ఇస్తామని ప్రకటించింది. ఇప్పుడు రైతులకు కష్టం వచ్చింది. ఈ సీజన్ నుంచే ఎకరానికి రూ.4వేలు ప్రభుత్వం ఇచ్చి రైతులకు భరోసా కల్పించాలి.

-తునికి స్వామి, రైతు, దుంపేట





తెలుగు

జయ జానకి నాయకా: లక్ష్మీ (కోరుట్ల)11.30, 2.30, 6.30, 9.30;

నేనే రాజు నేనే మంత్రి : కిన్నెర(కోరుట్ల) 11.30, .30,6.00,9.00;

అర్జున్‌రెడ్డి: సాయికృష్ణ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

లై: లక్ష్మీ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

విఘ్నేశ్వరుడికి విశేషపూజలు



వినాయకుడి సన్నిధిలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



కథలాపూర్: భూషణరావుపేటలో వినాయకుడికి పూజలు


కోరుట్లటౌన్: వినాయక నవరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం కోరుట్ల పట్టణంలో వివిధ మండపాల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాజరై గణపతి పూజ, హోమం, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీరి వెంట మున్సిపల్ చైర్మన్ శీలం వేణు, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనీల్, యాటం చిట్టి, టిఆర్‌ఎస్ నాయకులు, వినోభా రోడ్, రథాల పంపు, వినాయక మండపాల యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మల్లాపూర్: మల్లాపూర్‌లో గత 31 సంవత్సరాలుగా ఎంఎఫ్‌సీఏ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కాగ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మట్టిగణపతిని ప్రతిష్టించి ఆదర్శంగా నిలిచారు. గుండంపల్లిలో వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎస్సై సతీష్, సర్పంచ్ దేవయ్య, ఉపసర్పంచ్ అనిల్ పాల్గొన్నారు.

కథలాపూర్: కథలాపూర్ మండలం భూషణరావుపేట, సిరికొండ, గంభీర్‌పూర్ గ్రామాల్లో మంగళవారం వినాయకుడి మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎఫ్‌ఎస్, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



మల్లాపూర్: ఆకట్టుకుంటున్న గణేశ్ మండపం



మల్లాపూర్: కొలువుదీరిన ఎంఎఫ్‌సీఏ వినాయకుడు

Zone Guide

విద్యుత్ బిల్లుల వసూలు

మల్లాపూర్: మండలంలోని మల్లాపూర్, కొత్తదాంరాజుపల్లి, సాతారం, ముత్యంపేట, రాఘవపేట గ్రామాలలో బుధవారం విద్యుత్ బిల్లులు వసూలు చేయనున్నట్లు టీఎస్ ట్రాన్స్‌కో ఎఈ మనోహర్ తెలిపారు.

సిలిండర్ల సరఫరా

మల్లాపూర్:మండలంలోని చిట్టాపూర్, ముత్యంపేట, రాఘవపేట, నడికుడ, మొగిలిపేట గ్రామాల్లో బుధవారం సిలిండర్లను సరఫరా చేయనున్నట్లు సోమగిరి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వహకుడు తోట రాజం తెలిపారు.

బీజేపీ బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా కృష్ణ

మెట్‌పల్లి: బీజేపీ బీసీ మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన పోతుగంటి కృష్ణను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

గౌడ సంఘం-2 అధ్యక్షుడిగా గైనీ శ్రీనివాస్

మెట్‌పల్లి: పట్టణ గౌడ సంఘం–2 కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గైనీ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా బబ్బూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా కనుకయ్య, కార్యదర్శిగా సారయ్య, కోశాధికారిగా సుధవేని కిషన్‌గౌడ్‌తో పాటు ఎనిమిది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

వినాయక మండపాల వద్ద అన్నదానం

కోరుట్లటౌన్: స్థానిక రాంనగర్‌కాలనీలో గణేశ్ నవరాత్రోత్సవాల్లో భాగంగా గణపతి మండపం వద్ద గణపతి పూజ, సత్యనారాయణ వ్రతం, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ శీలం వేణు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందూరి సత్యం, రాం యువసేన అధ్యక్షుడు రాజేశ్, నరేష్, విజయ్, శ్రీకాంత్, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, చైతన్య, ధీరజ్ పాల్గొన్నారు.

‘దళితులపై దాడులు అమానుషం’



మాట్లాడుతున్న లక్ష్మణ్

కోరుట్లరూరల్: రాష్ట్రంలో దళితులపై దాడులు అమానుషమని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్‌పల్లి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దళితులపై దాడులు రోజురోజుకూ పెరుగుతున్నాయని, దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అధికారుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న శ్రీకాంత్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. శనిగారపు వినోద్, రాము, రవి, మహేశ్, నరేశ్, అరవింద్, అజయ్, అరుణ్, శేఖర్, రమేశ్, అంజన్న పాల్గొన్నారు.

ఉల్లికోడు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి



పంటను పరిశీలిస్తున్న ఏవో దీపిక, ఏఈవోలు, రైతులు

ఇబ్రహీంపట్నం: వరి పంటను ఆశించే ఉల్లికోడు నివారణకు రైతులందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి దీపిక అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల్లో వరి పంటను ఏఈవోలు, రైతులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిపంటల్లో ఉల్లికోడు వ్యాధి సోకితే నారుమడి నుంచి పిలకదశ వరకు నష్టపరుస్తుందని అన్నారు. ఇది అంకురం ఉల్లికాడ వలే పోలిఉంటూ పొడవాటి గొట్టంలాగా తెల్లగా పాలిపోయినట్లు బయటకు వస్తుందని తెలిపారు. దీని వలన కంకీ వేయదని అన్నారు. ఉల్లికోడు నివారణకు ఎకరాకు 8కిలోల ఫ్లోరేట్ గుళికలు (లేదా) 8 నుంచి 10కిలోల 3జీ, 4జీ గుళికలను వాడాలని తెలిపారు. ఇతర వివరాలకు, సందేహాలకు వ్యవసాయాధికారి కార్యాలయానికి గాని ఏవో సెల్ నెంబర్ 7288894136కు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు భూమేశ్వర్, హరీష్, రైతులు పాల్గొన్నారు.

మానవత్వపు గోడను ఏర్పాటు చేస్తాం



అతిక్‌ను సన్మానిస్తున్న సభ్యులు

కోరుట్లటౌన్: కోరుట్లలో ఉన్న ఆల్‌ఇన్ వన్ ఫ్రెండ్స్ యూత్ వారిని స్పూర్తిగా తీసుకొని, మానవత్వపు గోడను మెట్‌పెల్లిలో ఏర్పాటు చేస్తామని మెట్‌పల్లి స్నేహాలయ యూత్ అధ్యక్షుడు కోట కిరణ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పాత మున్సిపల్ వద్ద ఆల్ ఇన్ వన్ ఫ్రెండ్స్ యూత్ ఏర్పాటు చేసిన మానవత్వపు గోడను పరిశీలించారు. అనంతరం అతిక్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కలం రాజేష్, ఎండి ఫర్హాన్, అతార్, షరూఖ్, జునేద్, ఆరిఫ్,జనారధన్, మహేశ్, రహీం, సిరాజ్, సైబాస్, యూసుఫ్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

ఆరీఫ్‌అలీఖాన్

అంశం : శాంతిభద్రతలు

ఎస్సై, కథలాపూర్



కథలాపూర్:

ప్రశ్న: మండలంలో శాంతిభద్రతల పరిస్థితి ఏలా ఉంది. తీసుకుంటున్న చర్యలేమిటీ?


జవాబు: వినాయక నవరాత్రోత్సవాలు, బక్రీద్ పండుగ ఉండటంతో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందితో ప్రతీరోజు గ్రామాల్లో పెట్రోలింగ్ చేయిస్తున్నాం.

ప్రశ్న: మండలంలో ఎన్ని వినాయకుడి విగ్రహాలుప్రతిష్ఠించారు?

జవాబు: వీపీవోల ద్వారా గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహాల వివరాలు సేకరించాం. 165విగ్రహాలు ఉన్నాయి. మండపాల కమిటీ సభ్యుల పేర్లు, సెల్‌ఫోన్ నెంబర్లు సేకరించాం.

ప్రశ్న: మండపాల నిర్వాహకులకు పోలీస్‌శాఖ ఇచ్చే సూచనలు?

జవాబు: మండపాల వద్ద డీజే సౌండ్స్ వాడొద్దని సూచించాం. సినిమా పాటలతో రికార్డింగ్ డ్యాన్స్‌లు నిర్వహించవద్దు. మద్యం సేవించిన వ్యక్తులను మండపాల వద్దకు నిర్వాహకులు రానియవద్దు. గ్రామాల్లో సీసీ కెమేరాలు ఉన్నాయి. పోలీస్‌సిబ్బంది మఫ్టీలో తిరుగుతున్నారు. నిమజ్జనం రోజున అల్లర్లు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అల్లర్లు చేసే వ్యక్తుల సమాచారం యువకులు పోలీసులకు తెలిపి సహకరించాలి. ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య శాంతియుతంగా జరుపుకోవాలి.



అన్నమో రామచంద్ర..

- అర్ధాకలితో అలమటిస్తున్న ఇంటర్ విద్యార్థులు
- అందని మధ్యాహ్నభోజనం
- ప్రభుత్వం ఇచ్చిన హామీకి 14 నెలలు
- ఆచరణకు నోచుకోని పాలకుల మాటలు
- ఇబ్బందులు పడుతున్న నిరుపేద విద్యార్థులు
- పథకం అమలుకు ఎదురుచూపు

ప్రభుత్వపాఠశాల్లో మాదిరిగానే ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం అందిస్తామని, దీనికోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని గతంలో తెలంగాణ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇప్పటికీ పథకం అమలులో విఫలమవుతోంది. నెలలు గడుస్తున్న మధ్యాహ్న భోజనం పెట్టకపోవడంతో విద్యార్థులు పగటివేళ ఆకలితో అలమటిస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో క్యాంటీన్లలో అల్పాహారం చేస్తు చదువు కొనసాగిస్తున్నారు. కొందరు తరగతులకు గైర్హాజరవుతున్నారు.

గొల్లపల్లి(ధర్మపురి): ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని ద్రాక్షగా మారింది. విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు మాసాలు అవుతున్నా.. నిర్వాహణపై ఇంకా స్పష్టత లేదు. నిరుపేద విద్యార్థులకు పౌష్ఠికాహారం అందించి నాణ్యమైన విద్యను అందిస్తామని గతేడాది జూలై 1వ తేదీనుంచే జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెడతామని ప్రకటన చేసింది. మొదటి విద్యాసంవత్సరం గడిచి రెండో విద్యాసంవత్సరం ప్రారంభమైనా పథకం ఇప్పటికీ అమలులోకి రాలేదు.

పెరిగిన విద్యార్థుల సంఖ్య

గత సంవత్సరాల కన్నా ప్రభుత్వ ఇంటర్మీయెట్ కళాశాల్లో విద్యార్థుల సంఖ్య ఘనంగా పెరిగింది. ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు ముగ్ధులైన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లకు మొగ్గు చూపారు. అయితే ఇక్కడికి వచ్చాక మధ్యాహ్న భోజన ఉసే లేక పోవడంతో మధ్యాహ్నమే విద్యార్థులు తరగతులు విడిచి ఇంటి దారి పడుతున్నారు. దీంతో పాటు హాజరుశాతం కూడా గణనీయంగా తగ్గుతోంది.

గ్రామీణులే అధికం..

ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఎక్కువమంది విద్యార్థులు గ్రామీణ



ప్రాంతం నుంచి వచ్చేవారే ఉన్నారు. ఆయా గ్రామాల నుంచి మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ఉన్న కళాశాల్లో ఉన్న కళాశాల్లో ప్రవేశాలు పొందారు. పొద్దున 7 గంటలలోపే వారికి బస్సు అందుబాటులో ఉండడంతో పొద్దున ఉంటే కొద్దిగా టిఫిన్, కొందరు తిన కుండా వస్తారు. కనీసం టిఫిన్‌బాక్సు కూడా సిద్ధం చేసుకునే సమయం ఉండదు. మళ్లీ రాత్రి 7 గంటలకు ఇంటికి వెళ్తారు. డబ్బులు ఉన్న విద్యార్థులు మధ్యాహ్న సమయంలో క్యాంటీన్లో అల్పాహారంతో కడుపు నింపుకుంటుంటే, లేనివారు మంచినీళ్ల తాగి అర్ధాకలితో చదువులు కొనసాగిస్తున్నారు.

> **ఉమ్మడి జిల్లాలో 24,497 మంది విద్యార్థులు**
>
> ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 50 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 38 మోడల్ స్కూళ్లు ఉన్నాయి. వీటిలో 24,497 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వం హామి ఇచ్చిన ట్లుగా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలైతే ఎక్కువగా గ్రామీణ విద్యార్థులు ప్రయోజనం పొందినవారు అవుతారు. హాజరుశాతం కూడా పెరుగుతుంది. నిరుపేద విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నభోజన పథకాన్ని అమలు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆకలితో అలమటిస్తున్నా



జూనియర్ కళాశాల్లో మధ్యాహ్న భోజనాన్ని గతేడాది నుంచే అమలు చేస్తామని ప్రభుత్వ ప్రకటించింది. ఈ విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడస్తున్న నేటికి అమలు చేయడం లేదు. ఉదయం ఇంటివద్ద భోజనం తయారు కాకపోవడంతో హడావుడిగా కళాశాలలకు వస్తున్నాం. ఆకలి బాధతో మధ్యాహ్నమే ఇంటికి వెళ్తున్నాం.ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి మధ్యాహ్నభోజన పథకాన్ని అమలు చేయాలి.

– కొక్కు అజయ్, హెచ్‌ఈసీ ఫస్టియర్, అగ్గిమల్ల

ఆశతో ఎదురు చూస్తున్నాం



ప్రభుత్వ కళాశాలలో చేరితే అనేక సంక్షేమ పథకాలు వర్తిస్థాయని అధ్యాపకులు చెప్పారు. ఉచిత ప్రవేశంతో పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజన సౌకర్యం ఉంటుందన్నారు. మాకు ఇంకా మధ్యాహ్న భోజనం అమలు చేయడం లేదు. వెంటనే అమలు చేస్తే దూర ప్రాంతాల నుంచి వచ్చే విధ్యార్థులకు ప్రయోజనంగా ఉంటుంది.

– దాసరి శిరీష, హెచ్‌ఈసీ సెకండియర్, రాఘవపట్నం

ఉత్తర్వులు అందలేదు

జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని గతేడాది ప్రభుత్వ ప్రకటించింది.అందుకోసం అవసరమైన మౌలిక వసతులు, విద్యార్థుల సంఖ్య, వంట గదులు, సామగ్రికి ప్రతిపాదనలు అడిగితే నివేదికలు పంపించాం. భోజనం అమలు విషయంలో అప్పట్లో చర్చ జరిగింది. ఇప్పటికీ ఎలాంటి ఉత్తర్వులు అందలేదు.

– సుహాసిని ఆర్‌జేడీ డీఐఈ, ఉమ్మడి జిల్లా డీఐఈవో

గరం గరం.. జెడ్పీ సమావేశం



జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు



ఆందోళన చేస్తున్న సభ్యులను శాంతింపజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ

- టీఆర్‌ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వాదం
- తెరపైకి పెద్దపల్లి, నేరెళ్ల కేసుల వ్యవహారం
- 'నరహంతకులు' వ్యాఖ్యపై అరగంట దుమారం
- టి.జీవన్‌రెడ్డి, గంగుల కమలాకర్‌ల వాదోపవాదం
- రెండున్నర గంటలు.. మూడే అంశాలపై చర్చ
- మూడు జిల్లాల నుంచి అధికారుల గైర్హాజర్
- జెడ్పీ నిధుల కోసం ఢిల్లీకి తీసుకెళ్లాలన్న ఉమ
- రెండేళ్లలో కరీంనగర్ రాష్ట్రానికి ఆదర్శం అవుతోంది
- యాచించే స్థాయినుంచి శాసించే వరకు రైతు ఎదగాలి
- అందుకే రైతు సమన్వయ సమితిల ఏర్పాటు..
- మంత్రి ఈటల రాజేందర్

సాక్షిప్రతినిధి, కరీంనగర్:

కరీంనగర్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం గరంగరంగా సాగింది. రెండున్నర గంటల పాటు సాగిన సర్వసభ్య సమావేశంలో ముచ్చటగా మూడు అంశాలపైనే చర్చజరిగింది. అధికార, విపక్ష పార్టీల ప్రజాప్రతినిధుల పరస్పర వ్యాఖ్యలు, విమర్శలు పలుమార్లు ఉద్రిక్తతకు దారి తీశాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పాలన పారదర్శకంగా ఉందంటూ అధికార పార్టీ సభ్యులు మాట్లాడగా.. ప్రతిపక్ష సభ్యులు పోలీసు కేసులు, పథకాల అమలులో లొసుగులు ఉన్నాయంటూ విమర్శలు చేయడం.. ఈ రెండు అంశాలపై వాదోపవాదాలు జరగడం పదే పదే అంతరాయం కలిగించింది. పెద్దపల్లి, నేరెళ్ల పోలీసుల కేసులపై చాలాసేపు దుమారం రేగింది. జెడ్పీ చైర్మన్ తుల ఉమ అధ్యక్షతన జరిగిన ఈ సర్వసభ్య సమావేశంకు రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే రెండున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యంలపైన్నే చర్చించడంతోనే సమావేశం ముగిసింది. కాగా ఈ సారి కూడ సిద్దిపేట, వరంగల్ అర్బన్, జయశంకర్ భూపాలపల్లి తదితర జిల్లాల నుంచి ఉన్నతాధికారులు హాజరు కాకపోగా, కీలకమైన జెడ్పీ సమావేశానికి అందరూ హాజరయ్యేలా సర్క్యులర్ జారీ చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ మంత్రి ఈటల రాజేందర్‌ను కోరారు.

తెరపైకి పెద్దపల్లి, నేరెళ్ల కేసుల వివాదం..

జెడ్పీ సమావేశంలో చర్చలో భాగంగా కాటారం, మంథని ముత్తారం జెడ్పీటీసీ సభ్యులు చల్లా నారాయణరెడ్డి, చొప్పరి సదానందం లేచి పెద్దపల్లిలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో చరిత్రలో ఎక్కడ లేనంతగా ఒకేసారి మాజీ మంత్రి శ్రీధర్‌బాబు సహా 300 మందిపై అన్యాయంగా కేసులు పెట్టారన్నారు. దీంతో టీఆర్‌ఎస్ సభ్యులు లేచి వారితో వాగ్వాదానికి దిగారు. దీంతో సభలో ఉన్న మంథని ఎమ్మెల్యే పుట్ట మధు జోక్యం చేసుకోని సీఎం డౌన్‌డౌన్ అన్న వారిపైనే కేసులు పెట్టారని అందులో టీఆర్‌ఎస్ పార్టీకి చెందిన గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్‌పై కూడా కేసు నమోదయ్యిందని వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులు మళ్లీ లేచి ''మేం డౌన్ డౌన్ అన్నందుకే కేసులు పెడితే... కాంగ్రెస్ డౌన్ డౌన్ అన్న టీఆర్‌ఎస్ నేతల మీద ఎందుకు పెట్టలేదని'' ప్రశ్నించారు. ఈ అంశంపై వాడీవేడిగా చర్చ జరుగుతున్న



కాంగ్రెస్ జెడ్పీటీసీ సభ్యులను నిలదీస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

సమయంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లేచి అక్రమ కేసుల గురించి ప్రస్తావించాల్సి వస్తే అందులో కాంగ్రెస్ ప్రభుత్వమే ముందు వరుసలో ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కమలాకర్ వ్యాఖ్యలపై స్పందించిన సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి లేచి కాంగ్రెస్ పార్టీ నరహంతుకుల పార్టీగా అభివర్ణించిన ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణ చెప్పి మాటలను ఉపసంహరించుకోవాలని పేర్కొనడంతో కొద్దిసేపు వారిద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగా ఎవరు నరహంతక పాలన చేస్తున్నారో ప్రజలకు తెలుసన్న జీవన్‌రెడ్డి, ఒకే నెంబర్‌పై పది లారీలను నడుపుతున్న ఇసుక మాఫియా వెనుక ఉన్నారో చెప్పాలని నిలదీశారు.

రైతు సమన్వయ సమితిలపై చర్చ

ఇదిలా వుండగా రైతు సమన్వయ సమితిల ఏర్పాటుపై ప్రభుత్వ జీవో విడుదల సందర్భంగా సమావేశంలో చర్చ జరిగింది. జెడ్పీ సమావేశంలో పలు అంశాలపై అధికార, ప్రతిపక్ష సభ్యులను మాట్లాడించడం, సమన్వయ పరచడంలో చైర్‌పర్సన్ కీలకంగా వ్యవహరించారు. మధ్యాహ్నం తర్వాత మరో సమావేశం ఉన్నందున సమావేశం వాయిదా వేయడంపై కొంతసేపు చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రి ఈటల రాజేందర్, జెడ్పీ చైర్మన్ తుల ఉమ, ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, నారదాసు లక్ష్మణరావులతో పాటు ఎమ్మెల్యేలు టి.జీవన్ రెడ్డి, గంగుల కమలాకర్, పుట్ట మధు, కరీంనగర్, జగిత్యాల కలెక్టర్లు సర్ఫరాజ్ అహ్మద్, శరత్‌లు, రాజన్న సిరిసిల్ల డీఆర్‌వో జీవీ శ్యాంప్రసాద్ లాల్‌లు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు తన్నీరు శరత్‌రావు, బిల్ల వెంకటరెడ్డి, సిద్ధంవేణు, పొద్దుటూరి సంజీవరెడ్డి, కందుల సంధ్యారాణి, శోభారాణి, యాట దివ్య, ఊట్ల రమ, లచ్చిరెడ్డి, ఇప్పనపెల్లి సాంబయ్య, జమున, ఎడ్ల సుగుణాకర్, కోఆప్షన్ సభ్యుడు జమీలోద్దిన్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్, కాంగ్రెస్ సభ్యుల బాహాబాహీ..

మహాముత్తారం, మానకొండూరు జెడ్పీటీసీ సభ్యులు మందల రాజిరెడ్డి, సుగుణాకర్‌లు లేచి టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎలాంటి స్వార్థం లేకుండా పని చేస్తోందని, కాంగ్రెస్ సభ్యులకు కూడ సబ్సిడీ ట్రాక్టర్లు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ పనికైనా ఎంపీటీసీల, జెడ్పీటీసీల చుట్టూ తిరుగుతూ లంచాలు ఇస్తేనే పనులు జరిగేవని ఇప్పుడు అలాంటి పరిస్థితులే లేవనడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ సభ్యులు లేచి టీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నింటిల్లో లాబీయింగ్ చేస్తుందని అన్నారు. టీఆర్‌ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకోవడంతో కాసేపు రసాభాసా సాగింది.

వచ్చే రెండేళ్లలో రాష్ట్రానికే ఆదర్శంగా కరీంనగర్

దేశంలో అన్నింటికి సంఘాలున్నాయి.. కానీ రైతులకే లేవు. ఆరుగాలం శ్రమించిన రైతులకు ఒక్కోసారి కనీస మద్దతు ధర దక్కని దాఖలాలు కూడ ఉన్నాయి.. అందుకే ఆ దుస్థితి నుంచి రైతును గట్టెక్కించేందుకు ప్రభుత్వం రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేస్తోంది. యాచించే స్థాయి నుంచి రైతులు శాసించే స్థాయికి ఎదగాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఈ కమిటీలు రాజకీయాలకు అతీతంగా వ్యయసాయ ప్రాధాన్యం కోణంలో నియమించబడతాయి. రైతు సమన్వయ సమితిలకు విశేషాధికారాలు ఉంటాయి. వీటి కింద రూ.6,500 కోట్లు ఉండేలా ప్రభుత్వం బడ్జెట్లోనే పెట్టింది. ప్రభుత్వం ఇప్పటికే రూ.17 వేల కోట్ల రుణమాఫీ చేసింది. నాలుగో విడతలో అక్కడక్కడ ఆలస్యం జరుగుతుండటానికి నకిలీ పాసు పుస్తకాలే కారణం. పూర్వ కరీంనగర్, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 15 నుంచి 18 శాతం బోగస్, నకిలీ పాసు పుస్తకాలున్నట్లు తేలింది. అయినా వాటన్నింటిని కొలిక్కి తెస్తున్నాం. ఎల్లంపల్లి మిడ్‌మానేరుతో అనుసంధానం అవుతుంది. ఎల్‌ఎండీ ద్వారా ఇప్పటికే 24 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. ఈ అనుసంధానం ద్వారా రెండేళ్లలో మరో 24 టీఎంసీల నీరు చేరడం ద్వారా 2018లో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందితే ఉమ్మడి కరీంనగర్ జిల్లా సస్యశ్యామలం కానుంది. కరీంనగర్ వాటర్ హబ్, ధాన్యాగారంగా మారనుంది. ఒకప్పుడు రాష్ట్రంలో 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు ఉంటే.. ఇప్పుడు 17 లక్షల మె.టన్నుల సామర్థ్యం గల గోదాములు నిర్మించుకున్నాం. విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేసి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి వసతులు సమకూర్చుకున్నాం. రోడ్లు, భవనాల నిర్మాణం, పాఠశాల అదనపు గదులు, ఫర్నిచర్‌ల కోసం వరదలా నిధులను ఖర్చు చేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అందరూ సహకరించాలి.

జెడ్పీ సమావేశంలో ఈటల రాజేందర్, రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి

పాలన పారదర్శకంగా ఉండాలి



ప్రభుత్వ పాలన, పథకాల అమలు పారదర్శకంగా ఉండాలి. రైతు సమన్వయ సమితిల ఏర్పాటులో రాజకీయ ప్రమేయం ఉండకూడదు. జీవోల పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే మాత్రం అనుమానాలకు తావుంది. తాగునీరు, సాగునీరు రంగంలో మొదటి నుంచి కరీంనగర్ మొదటి స్థానంలో ఉంది. ప్రాజెక్టులకు కాంగ్రెస్ హయాలలోనే బాటలు పడ్డాయి. ఆ అభివృద్ధి బాటలే ఈ రోజు ఫలితాలిస్తున్నాయి. ఎకరానికి రూ.4 వేల పెట్టుబడి ఆహ్వానించదగ్గ విషయం. గిట్టుబాటు ధరపైనా దృష్టి పెట్టాలి.

– తాటిపర్తి జీవన్‌రెడ్డి, జగిత్యాల, ఎమ్మెల్యే

రైతులు సంతోషంగా ఉన్నారు



నిన్న విడుదల చేసిన జీవో నం. 39 తో రైతులు సంతోషంగా ఉన్నారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం యాసంగిలో ఇచ్చిన నీరు గత ప్రభుత్వాల చరిత్రలో ఎప్పుడు ఇవ్వలేదు. డి– 83 , డి 86 లలో నీళ్ల ఇచ్చిన ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే. రైతు సమన్వయ సమితిలో భాగంగా రెవెన్యూ గ్రామాలుగా విభజించిగా కరీంనగర్ మండలంలో 14, కొత్తపల్లి మండలంలో 12 రెవెన్యూ గ్రామాలు ఉండగా ఆ సమితిలో ఒక్కరు కూడా మహిళలు లేరు.

– గంగుల కమలాకర్, కరీంనగర్, ఎమ్మెల్యే

పారదర్శకంగా పాలన



ప్రతిపక్ష పార్టీలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిలో రాజకీయ ప్రమేయం ఉంటుందని అనడం సిగ్గుచేటు. తెలంగాణ ప్రభుత్వం ఆవిర్భావం నుంచి రాష్ట్రంలో అన్ని పథకాల్లో రాజకీయ ప్రమేయం తగ్గింది. పథకాల అమలులో ఎమ్మెల్యేలు జోక్యం ఎక్కడాలేదు. రాష్ట్రంలో 1, 2 పార్టీలు తప్ప అందరూ సంతోషంగా ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై భూసేకరణ జరుగుతున్న సందర్భంగా ఏ గ్రామాల్లో ఒక్కరు కూడా ఇబ్బంది పడటం లేదు.

– పుట్టమధు, మంథని, ఎమ్మెల్యే

జెడ్పీ నిధుల కోసం ఢిల్లీకి తీసుకెళ్లండి



గతంలో సంవత్సరానికి రూ.135 నుంచి రూ.140 కోట్ల మేరకు జిల్లాలో అభివృద్ధి చేసేందుకు నిధులు వచ్చేవి. ఇప్పుడు ఆ నిధులు రావడం లేదు. నిధుల లేమి కారణంగా ఆయా మండలాల్లో ప్రజలకు దూరంగా జెడ్పీటీసీలు ఉంటున్నారు. అభివృద్ధి పనులు చేయలేకపోతున్నాం. కొంత మంది సభ్యులతో సమావేశం నిర్వహించి బృందంగా ఢిల్లీలోని కేంద్ర మంత్రిని కలిపించి నిధుల వచ్చేలా ఆర్థిక మంత్రి గారు చొరవ చూపాలి.

– తుల ఉమ, జెడ్పీ చైర్‌పర్సన్

మూలరంగం అభివృద్ధే.. దేశాభివృద్ధి



దేశంలో రైతాంగంలో మూలరంగం అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. రైతుల సమస్యల పరిష్కారానికి వారే సొంతంగా నిర్ణయాలు తీసుకునే విధంగా రైతు సమన్వయ సమితి ఉండాలి. రైతుల శక్తిని సంఘటితం చేయాలి. తెలంగాణలో వ్యవసాయాన్ని ఒక పండుగలాగా చేసుకోవాలి. జాతికి జీవనాడి రైతే. గత ప్రభుత్వాలు రైతుల విషయంలో నిర్లక్ష్యం చేశాయి. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం రైతు సమన్వయ సమితి ఏర్పాటు చేయడంతో వ్యవసాయం అభివృద్ధి చెందుతుంది.

– నారదాసు లక్ష్మణరావు, ఎమ్మెల్సీ

నష్టపరిహారం రాలేదు

గతంలో కాటారం మండలంలో వర్షాలతో పత్తి పంట పూర్తిగా మునిగిపోవడంతో తెలంగాణ ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తామని చెప్పగా సంవత్సరం గడిచిన ఇంత వరకు నష్టపరిహారం రాలేదు. నష్టపరిహారం వెంటనే ఇప్పించాలి. రుణమాఫీ విషయంలో వడ్డీలు రెండింతలై అసలు కంటే ఎక్కువ రైతులు కట్టాల్సి వస్తోంది. 2014 సంవత్సరంలో 40 వేలు ఉన్న అప్పు 2017 సంవత్సరం నాటికి రూ. 1,14000అయ్యింది. రుణమాఫీని ఒకేసారి విడుదల చేస్తే బాగుంటుంది.

– చల్లాసత్యనారాణరెడ్డి, కాటారం జెడ్పీటీసీ, కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్